News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :125 | ఖమ్మం | ఆదివారం, జూన్ 14, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## భారత సైన్యానికి కొత్త చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్

- కొత్త ఆర్మీ చీఫ్‌గా ధీరజ్ సేథ్
- జూన్ 30న బాధ్యతల స్వీకరణ
- ఉపేంద్ర ద్వివేది అదే రోజు రిటైర్
- 1986లో సైన్యంలో చేరిన సేథ్
- పలు కీలక కమాండ్లకు నాయకత్వం
- సైన్యం ఆధునికీకరణలో కీలక పాత్ర

:భారత సైన్యానికి కొత్త ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జూన్ 30న కొత్త ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అదే రోజు పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ధీరజ్ సేథ్ భారత సైన్యానికి తదుపరి అధిపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సేథ్ నేషనల్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందారు. 1986 డిసెంబర్‌లో ఆర్మర్డ్ కార్ప్స్‌లో అధికారిగా సైన్యంలో చేరారు. దాదాపు 40 ఏళ్లకు పైగా సాగిన సైనిక జీవితంలో కీలక బాధ్యతలు నిర్వహించారు.ఎడారి ప్రాంతాల్లో ఆర్మర్డ్ రెజిమెంట్‌కు నాయకత్వం వహించిన ధీరజ్ సేథ్, పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో ఆర్మ్‌డ్ బ్రిగేడ్‌కు కమాండర్‌గా పనిచేశారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పర్యవేక్షించే దళాలకు కూడా నాయకత్వం అందించారు. లెఫ్టినెంట్ జనరల్ హోదాలో భారత సైన్యంలో అత్యంత కీలకమైన స్ట్రైక్ ఫార్మేషన్లలో

- మిగతా 2లో



## కోవర్టుల సంగతి తేలుస్తాం.. వ్యవహారాన్ని రేవంత్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు

- మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ
- ఆమెకు సంబంధించిన వివరాలను లీక్ చేసిన తెలంగాణ కాంగ్రెస్ నేత
- అంతర్గత విచారణ ప్రారంభమైందన్న మహేశ్ గౌడ్

- మిగతా 2లో



## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్.. కార్యకర్తలకు దిశానిర్దేశం

- సిరిసిల్లలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- తనపై కోపంతో స్థానిక నేతలను వేధించొద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి
- ధాన్యం కొనుగోళ్లలో గన్నీ బ్యాగుల కొరతపై విమర్శలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తనతో ఉన్న వ్యక్తిగత విభేదాల కారణంగా సిరిసిల్లలోని బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లను రద్దు చేయడం ద్వారా స్థానిక చిన్న తరహా పరిశ్రమలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కనీసం గన్నీ బ్యాగులు కూడా

- మిగతా 2లో

# పాస్‌పోర్టు సేవల్లో తెలంగాణ పోలీస్ భేష్

- పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో తెలంగాణ పోలీసులకు జాతీయ అవార్డు
- కేంద్ర విదేశాంగ శాఖ నుంచి ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక
- 'వెరిఫాస్ట్' యాప్ ద్వారా వేగవంతమైన సేవలకు గుర్తింపు
- జూన్ 19న అవార్డు అందుకోనున్న డీజీపీ సీవీ ఆనంద్



తెలంగాణ పోలీసు శాఖ మరో ప్రతిష్ఠాత్మక జాతీయ పురస్కారాన్ని సొంతం చేసుకుంది. పాస్‌పోర్ట్ దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను కేంద్ర విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలంగాణ పోలీసులను 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ ఫర్ స్టేట్ పోలీస్ (2025-26)'కు ఎంపిక చేసింది.పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేగంగా పూర్తి చేస్తున్నందుకు ఈ గుర్తింపు లభించింది. ఈ నెల 19న ఢిల్లీలో నిర్వహించనున్న 'పాస్‌పోర్ట్ సేవా దివస్' వేడుకల్లో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చేతుల మీదుగా రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు.తెలంగాణ పోలీసులు వెరిఫికేషన్ ప్రక్రియ కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'వెరిఫాస్ట్' మొబైల్ యాప్‌ను వినియోగిస్తున్నారు. ఈ యాప్ ద్వారా దరఖాస్తుల పరిశీలనలో జాప్యాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు, ప్రక్రియ అంతటా పారదర్శకతను పెంచారు. జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న ఈ వినూత్న విధానం, పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో తెలంగాణ పోలీసుల అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోంది.



## కాంగ్రెస్‌లో కలకలం.. షబ్బీర్ అలీకి ఏఐసీసీ షోకాజ్ నోటీసులు

- మహిళలు, పార్టీ నాయకత్వంపై షబ్బీర్ అలీ అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణలు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు ప్రచారం
- సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఆడియో

- మిగతా 2లో



### పశ్చిమాసియాలో శాంతి దిశగా
## కీలక అడుగులు

- 24 గంటల్లోనే అమెరికా- ఇరాన్ శాంతి ఒప్పందం
- డీల్‌పై ఎలక్ట్రానిక్ విధానంలో ఇరువురి సంతకాలు
- పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కీలక ప్రకటన

దాదాపు 3 నెలలకుపైగా పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొనగా ఎట్టకేలకు దీనికి ఎండ్ కార్డ్ పడేలా కనిపిస్తోంది. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం మరో 24 గంటల్లో ఖరారయ్యే అవకాశం ఉందని పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ తాజాగా ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. అమెరికా ఇరాన్ మధ్య చర్చలు దాదాపు తుది దశకు చేరుకున్నాయని, ఒప్పందం ఖరారైన వెంటనే డీల్‌పై ఎలక్ట్రానిక్ విధానంలో సంతకాలు జరిగేలా పాకిస్థాన్ ఏర్పాట్లు చేస్తున్నట్లు షరీఫ్ తెలిపారు. దీనికి సంబంధించి ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో శనివారం ఓ పోస్ట్ చేశారు. "శాంతి ఒప్పందానికి మేం ఎప్పుడూ ఇంత దగ్గరగా రాలేదు. మరో 24 గంటల్లోనే ఒప్పందం ఖరారయ్యే అవకాశం ఉంది. తర్వాత మిగతా 2లో..

### ఎప్పటికీ అణ్వాయుధాలు తయారు చేయం

- అణ్వాయుధాలపై అమెరికాకు ఇరాన్ హామీ!!
- అమెరికా దాడిలోనే భారతీయులు మృతి
- నిబంధనలు పాటిస్తేనే ఒప్పందంపై సంతకం
- ట్రంప్ ఆరోపణలను ఖండించిన ఇరాన్

అమెరికా-ఇరాన్ మధ్య చర్చల్లో కీలక పురోగతి మిగతా 2లో..

## తృణమూల్ పార్టీలో కొనసాగుతున్న సంక్షోభం

- సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్
- టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో చేరిక
- యూటర్న్ తీసుకున్న మరో ఎంపి కళ్యాణ్ బెనర్జీ
- అభిషేక్ బెనర్జీ తన కొడుకు లాంటి వాడంటూ కితాబు

తృణమూల్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో తలెత్తిన సంక్షోభం కొనసాగుతోంది. మరోవైపు అంతర్గత వ్యవహారాలు క్షణక్షణానికి మారుతూ ఉత్కంఠ రేపుతున్నాయి. పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీకి తాజాగా ఆ పార్టీ సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్ ఇచ్చారు. టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో శనివారంనాడు చేరారు. అనంతరం మరో అసమ్మతి ఎంపీ శతాబ్ది రాయ్‌తో కలిసి కేంద్ర

మిగతా 2లో..



### హైదరాబాద్‌లో
## భారీ వర్షం

పలు ప్రాంతాల్లో రహదారులు జలమయం

అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్

అధికారులు సమన్వయంతో వెళ్లాలని ఆదేశం



హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ, సనత్ నగర్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, హైదర్ నగర్, ప్రగతినగర్, మూసాపేట్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. శంషాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారి జలమయమై చెరువును తలపిస్తోంది. రోడ్డంతా నీటితో నిండిపోవడంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా మిగతా 2లో..

## తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ సింగరేణి

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

డిపెండెంట్ కార్మికులకు నియామక పత్రాలు



మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి డిపెండెంట్ కార్మికుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన 335 మంది డిపెండెంట్ కార్మికులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటిదని, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేసి, మిగతా 2లో..

### పాస్ పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీస్ భేష్

పాస్‌పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీసులకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. దేశంలోనే ఉత్తమ పోలీసు ధ్రువీకరణ సేవలకు గాను 'ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు' వరించింది. 2025-26 సంవత్సరంలో

మిగతా 2లో..

# కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్.. కార్యకర్తలకు దిశానిర్దేశం

- మొదటి పేజి తరువాయి

అందుబాటులో లేవని, ఉన్నవాటిని ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 900 రోజులైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పార్టీ ముఖచిత్రంగా ప్రొజెక్ట్ చేయాలని, ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌లో కలకలం.. షబ్బీర్ అలీకి ఏఐసీసీ షోకాజ్ నోటీసులు

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ ఆడియో క్లిప్ వైరల్ కావడంతో పార్టీ హైకమాండ్ సీరియస్‌గా స్పందించింది. మహిళలను కించపరిచేలా, అలాగే పార్టీ నాయకత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు రావడంతో ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.వైరల్ అయిన ఆడియోలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు మహిళలపై కూడా షబ్బీర్ అలీ అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆడియో సోషల్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొట్టడంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేయడమే కాకుండా, అంతర్గత వ్యవహారాలను బహిరంగ చర్చకు తీసుకురావడంపై కూడా అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఆయన నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

## కోవర్ట్‌ల సంగతి తేలుస్తాం.. వ్యవహారాన్ని రేవంత్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు: మహేశ్ గౌడ్

మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర చర్చకు దారితీసింది. మీనాక్షిపై ఒక కేసు ఉన్నట్టు తెలంగాణ కాంగ్రెస్ నేతే లీక్ ఇచ్చాడని బీజేపీ నేత ఒకరు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ వ్యవహారంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం, రాష్ట్ర నాయకత్వం అత్యంత సీరియస్‌గా తీసుకున్నట్లు వెల్లడించారు. నామినేషన్ తిరస్కరణకు దారితీసిన పరిస్థితులు ఏమిటి, ఎక్కడ పొరపాటు జరిగింది, దీనికి బాధ్యులు ఎవరు అనే విషయాలపై ఇప్పటికే అంతర్గత విచారణ ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ఎక్కడ లోపం జరిగిందో, ఎవరి పాత్ర ఉందో సమగ్రంగా సమీక్షిస్తున్నారని చెప్పారు.

కాంగ్రెస్‌లో ఉండి ప్రత్యర్థి పార్టీలకు లాభం చేకూర్చే కోవర్ట్‌లను త్వరలోనే గుర్తిస్తామని మహేశ్ గౌడ్ హెచ్చరించారు. “లీక్ వీరులు ఎవరో, గ్రీక్ వీరులు ఎవరో త్వరలో అందరికీ తెలుస్తుంది” అని అన్నారు.

నామినేషన్ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పార్టీ నాయకత్వం సంకేతాలు ఇచ్చింది. అంతర్గత విచారణ వేగం పుంజుకోవడంతో లీకుల వెనుక ఉన్న అసలు వ్యక్తులు త్వరలోనే బయటపడే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.

# తృణమూల్ పార్టీలో కొనసాగుతున్న సంక్షోభం

మొదటిపేజీ తరువాయి..

మంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఆయన నివాసంలో కలిశారు. 19 మంది ఎంపీలతో కలిసి తమను ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలని కోరేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను సోమవారంనాడు కలుసుకోనున్నట్టు రెబల్స్ గ్రూప్ ప్రకటించిన నేపథ్యంలో సుదీప్ బందోపాధ్యాయ్ ఆ గ్రూపులో కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూన్ 8 నుంచి టీఎంసీ అసమ్మతి ఎంపీల సంతకాల సేకరణ చేపట్టామని, 19 ఎంపీలు సంతకాలు చేశారని రెబల్ ఎంపీ చంద్ర బర్మ బసునియా వెల్లడించారు. ఇప్పటికే ఒకసారి స్పీకర్‌ను కలిసిన తాము ఈనెల 15న మరోసారి కలిసి తమ గ్రూపునే నిజమైన టీఎంసీగా గుర్తించాలని కోరనున్నట్టు చెప్పారు. ఓంబిర్లాను కలవడానికి ముందు టీఎంసీ రెబల్స్ న్యూఢిల్లీలో సమావేశం అవుతారని, అందులో పాల్గొనేందుకు 20 మంది ఎంపీలు న్యూఢిల్లీ చేరుకుంటారని అసమ్మతి వర్గ నేత ఒకరు చెప్పారు. కాగా, తిరుగుబాటు వర్గం వాదనను టీఎంసీ తోసిపుచ్చింది. వారి వాదనకు ఎలాంటి చట్టబద్ధత లేదని పార్టీ ఎంపీ మహువా మొయిత్ర తెలిపారు. పార్టీలో చీలిక ప్రొవిజన్‌ను రాజ్యాంగంలోని 91వ సవరణ తొలగించినట్టు చెప్పారు. 19 మంది 'ద్రోహులు' పార్టీకి రాజీనామా చేసి, బీజేపీ టిక్కెట్‌పై పోటీ చేయాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మహువా మొయిత్ర పేర్కొన్నారు. 'ఆపరేషన్ లోటస్' పేరుతో ఫిరాయింపులకు బీజేపీ వ్యూహరచన చేసిందని, పార్టీని చీల్చాలనే ప్రయత్నం ఏమాత్రం సఫలం కాదని టీఎంసీ మరో ఎంపీ కీర్తి ఆజాద్ అన్నారు. ఇదిలావుంటే టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఎవరికీ గౌరవం ఇవ్వడం లేదని, ఆయన కావాలో, తాను కావాలో తేల్చుకోండంటూ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి అల్టిమేటం ఇచ్చిన ఆ పార్టీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ శనివారంనాడు యూటర్న్ తీసుకున్నారు. 'అభిషేక్ నా కొడుకుతో సమానం. పిల్లలు ఏదైనా తప్పు చేస్తే క్షమించే గుణం తండ్రికి ఉంటుంది' అని అన్నారు. సంతకాల ఫోర్జరీ కేసులో అభిషేక్ తరఫున కల్యాణ్ బెనర్జీ వాదిస్తున్నారు. ఈ కేసులో అరెస్టు నుంచి అభిషేక్ బెనర్జీకి హైకోర్టు తాత్కాలిక రక్షణ ఇచ్చింది. అయితే ఈ కేసులో కల్యాణ్ బెనర్జీ స్థానంలో మరొక లాయర్ వచ్చి చేరడం ఆయన ఆగ్రహానికి కారణమైంది. అభిషేక్ అహంకారిగా మారిపోయాడని, ఎవరినీ గౌరవించడం లేదని, అభిషేక్ లేకుండా పార్టీ నడవదని మమతా బెనర్జీ భావిస్తే తాను పార్టీ నుంచి తప్పుకుంటానని ఆయన హెచ్చరించారు. దీనిపై అభిషేక్ ఆచితూచి స్పందించారు. కల్యాణ్ బెనర్జీ తనకంటే పెద్దవారని, ఆయన తన అభిప్రాయాలను చెప్పడంలో తప్పులేదని, చిన్నప్పటి నుంచి తనను ఆయన చూశారని, ఆయన గురించి తాను ఏమీ మాట్లాడలేనని అన్నారు. ఈ క్రమంలో అభిషేక్ తన కుమారుడి లాంటివాడని కల్యాణ్ బెనర్జీ ప్రకటించడంతో టీఎంసీ అధినాయకత్వం ఊపిరి పీల్చుకుంది. కాగా,



కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం కానుందంటూ కొందరు చేస్తున్న ఊహాగానాలను కల్యాణ్ బెనర్జీ శనివారంనాడు తోసిపుచ్చారు. కాంగ్రెస్‌లో టీఎంసీ కలవబోవడం లేదని చెప్పారు. రెబల్ ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తారంటూ వస్తున్న వార్తలపై సూచిగా స్పందించారు. 'వాళ్లు ఏమి చేయాలనుకుంటే అది చేయవచ్చు. బీజేపీ గొడుకు కింద పనిచేయాలనుకుంటున్నారు. ఇదంతా ఓ కుట్ర. నియోజకవర్గాల అభివృద్ధి కోసమే బీజేపీతో పనిచేయాలనుకుంటున్నట్టు చెబుతున్నారు. తమ నియోజకవర్గాలకు ఒక్కసారి కూడా వెళ్లని వాళ్లు ప్రజలకు చేసేదేముంటుంది? బెంగాల్‌లో ప్రజాస్వామ్యం పీకనొక్కేసారు. గత నెలరోజుల్లో ఎలాంటి అభివృద్ధి చేశారు? మమ్మల్ని బీజేపీ వేధిస్తోంది, పోలీసులు వేధిస్తున్నారు. ఇలాంటి పరిస్థితి గతంలో ఏ విపక్షానికి రాలేదు. 19 మంది ఎంపీలు వెళ్లిపోవాలనుకున్నా వాళ్లను బీజేపీ చేర్చుకోదఅని కల్యాణ్ బెనర్జీ అన్నారు.

# ఫ్రాన్స్‌లో జి-7 దేశాల సదస్సు

మొదటిపేజీ తరువాయి..

శనివారం ప్రధాని ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లారు. 1993 తర్వాత భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. 14, 15 తేదీల్లో మోదీ స్లోవేకియాలో పర్యటిస్తారు. అక్కడి అధ్యక్షుడు పీటర్ పల్లెగ్రినితోపాటు ప్రధాని రాబర్ట్ ఫికోతో సమావేశమవుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించి, పలు ఒప్పందాలు కుదుర్చుకుంటారు. అనంతరం ఫ్రాన్స్ చేరుకుంటారు.





16, 17 తేదీల్లో ఫ్రాన్స్‌లోని ఈవియన్‌లో ఉంటారు. అక్కడ జరిగే జీ7 దేశాల సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సుకు విదేశీ నేతలు, ప్రతినిధులు హాజరవుతారు. వారితో దక్షిణాది ప్రపంచం గురించి చర్చిస్తామని మోదీ తెలిపారు. అనంతరం 18వ తేదీన ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో జరిగే వివాటెక్ 2026 సదస్సులో పాల్గొంటారు.

## తదుపరి ఆర్మీచీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్

మొదటిపేజీ తరువాయి..

పదవీకాలం 2028 ఆగస్టు 31 వరకు కొనసాగనుంది. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఖడక్వాస్లా పూర్వ విద్యార్థి అయిన ధీరజ్ సేథ్ 1986లో భారత సైన్యంలో చేరారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో వివిధ హోదాల్లో పని చేశారు. ధీరజ్ సేథ్ దక్షిణ



కమాండ్, దక్షిణ పశ్చిమ కమాండ్‌లకు సారథ్యం వహించడంతో పాటు, ఆర్మీ ప్రధాన కార్యాలయం లోనూ కీలక పదవులు చేపట్టారు. సైన్యంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకు పరమ్ విశిష్ట సేవా మెడల్ , ఉత్తమ్ యుద్ధ సేవా మెడల్, అతి విశిష్ట సేవా మెడల్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి.

## పశ్చిమాసియాలో శాంతి దిశగా

# కీలక అడుగులు



మొదటిపేజీ తరువాయి..

ఎలక్ట్రానిక్ సంతకాలు, వచ్చే వారమే సాంకేతిక స్థాయి చర్చలు జరుగుతాయి" అని పాకిస్థాన్ పీఎం పేర్కొన్నారు. ఈ క్రమంలోనే చర్చల సమయంలో ఎంతో సహకరించిన అమెరికా– ఇరాన్ ప్రభుత్వాలకు షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు. మద్దతు ఇచ్చిన పశ్చిమాసియాలోని ఇతర దేశాలకు



కూడా ధన్యవాదాలు చెప్పారు. దీర్ఘకాలిక శాంతి దిశగా ఈ చారిత్రక ఒప్పందం బలమైన పునాది వేస్తుందని విశ్వసిస్తున్నట్లు వెల్లడించారు. షరీఫ్ ప్రకటనకు ఒకరోజు ముందుగా ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీకూడా ఈ ఒప్పందం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇస్లామాబాద్ అవగాహనా ఒప్పందం ఇంతకుముందెన్నడూ లేనంత దగ్గరలో ఉంది. తుది ఒప్పందం పూర్తయ్యే వరకు మీడియా ఊహాగానాలన్నింటికీ దూరంగా ఉండాలి' అని చెప్పారు. అరాగ్చీ పోస్టును యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ కూడా తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేయడం విశేషం.అయితే ఇక్కడ ఒప్పందం తుది దశకు చేరుకుంటుందన్న తరుణంలోనే ఇరాన్‌పై ట్రంప్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఇరాన్ మీడియా కథనాల్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఇరాన్ మీడియా ప్రకటనలకు, చర్చల్లో అంగీకరించిన అంశాలకు సంబంధం లేదని వ్యాఖ్యానించారు. ఒప్పందం విషయంలో ఇరాన్ ఏ మాత్రం నిజాయతీగా వ్యవహరించడం లేదన్నారు. వారితో వ్యవహరించడం చాలా కష్టం అని, వెంటనే తమ వైఖరి మార్చుకోవాల్సిన అవసరం ఉందని ట్రంప్ హెచ్చరించారు. ఒప్పందంలోని విషయాల్ని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ వెల్లడించారు. ఇరాన్ ఓడరేవులపై అమెరికా విధించిన దిగ్బంధనాన్ని ఎత్తి వేయడం సహా హర్ముజ్ జలసంధి నిర్వహణలో పలు కీలక మార్పులు వంటివి ప్రతిపాదిత ఒప్పందంలో ఉన్నట్లు తెలిపారు. ఇదే సమయంలో ఇరాన్ వద్ద ఉన్నటువంటి యురేనియం అంశాన్ని కూడా చర్చల్లో పరిష్కరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రాథమిక అవగాహనా ఒప్పందంలో కొన్ని నిబంధనలపై వారాలుగా నిలిచిపోయిన చర్చల అనంతరం ఇటీవల ఇరాన్, అమెరికా తాము ఒప్పందానికి చేరువవుతున్నట్లు సంకేతాలు ఇచ్చాయి. కానీ అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో ఇరు వర్గాల అంగీకారం కుదిరే వరకు ఒప్పందం ఖరారైందని చెప్పలేమని ఇరాన్ స్పష్టం చేసింది. ఇటు ఒప్పందానికి చేరువైనట్లు ప్రకటనలు వస్తుండగా మరోవైపు హర్ముజ్ జలసంధిలో శనివారం వాణిజ్య నౌకల్ని లక్ష్యంగా చేసుకున్న పలు ఇరాన్ డ్రోన్లను అమెరికా కూల్చివేసినట్లుగా ప్రకటించడం ఆందోళనలు రేకెత్తిస్తోంది.

# తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ సింగరేణి

మొదటిపేజీ తరువాయి..

బాధిత కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఉద్యోగాలు సాధించిన యువత క్రమశిక్షణతో పనిచేసి సింగరేణి పురోభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సింగరేణిని మరింత లాభాల బాటలో నడిపించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూనే, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్మిక కుటుంబాల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు విఠల్), స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్యేలు మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణతో పాటు సింగరేణి ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఎప్పటికీ అణ్వాయుధాలు తయారు చేయం

మొదటిపేజీ తరువాయి..

సాధించినట్లు ట్రంప్ ప్రభుత్వానికి చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. ప్రతిపాదిత ఒప్పందం ప్రకారం అణ్వాయుధాలను ఎప్పటికీ అభివృద్ధి, కొనుగోలు చేయకూడదని ఇరాన్ అంగీకరించిందని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత ప్రాధాన్యంగా భావించిన అంశాల్లో ఇదొకటని పేర్కొన్నారు. ఈ హామీ కేవలం మాటలకే పరిమితం కాకుండా, కఠిన తనిఖీలు, నిరంతర పర్యవేక్షణ, ధ్రువీకరణ వ్యవస్థలతో అమలవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ తన బాధ్యతలను నిజంగా నిర్వర్తిస్తోందని నిర్ధరణ అయిన తర్వాత మాత్రమే ఒప్పందం కింద ప్రయోజనాలు అందుతాయని వివరించారు. ప్రతిపాదిత ఒప్పందంలో భాగంగా బాగా శుద్ధి చేసిన అణు పదార్థాలను పూర్తిగా తొలగించేందుకు ఇరాన్ అంగీకరించినట్లు అమెరికా అధికారి తెలిపారు. అలాగే అణ్వాయుధాల తయారీకి దోహదపడే అణు కేంద్రాలను నిర్వీర్యం చేసే అంశంపై కూడా చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అయితే ఈ ప్రక్రియకు సంబంధించిన సాంకేతిక అంశాలపై ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. అయినప్పటికీ, ఇరాన్ భవిష్యత్తులో అణ్వాయుధాలను అభివృద్ధి చేయకుండా నిరోధించే దిశగా ఇది అత్యంత కీలకమైన తొలి అడుగుగా అభివర్ణించారు.ఒప్పందాన్ని అత్యంత జాగ్రత్తగా రూపొందించామని అమెరికా అధికారి తెలిపారు. ఇరాన్ తన వాగ్దానాలను నెరవేర్చకుండానే ఎలాంటి ప్రయోజనాలు పొందకుండా వ్యవస్థను రూపొందించామని పేర్కొన్నారు. అమెరికా ప్రయోజనాలు, భద్రతా లక్ష్యాలు నెరవేరిన తర్వాత మాత్రమే ఇరాన్‌కు ఆర్థిక రాయితీలు, ఆంక్షల సడలింపులు అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఇరాన్ తన బాధ్యతలను అమలు చేసిన మేరకే ప్రయోజనాలు పొందేలా ఒప్పందం నిర్మాణం ఉందన్నారు. మరోవైపు హర్మూజ్ జలసంధిలో భారతీయ వాణిజ్య నౌకపై దాడి విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇండియాలోని ఇరాన్ రాయబార కార్యాలయం తీవ్రంగా ఖండించింది. ట్రంప్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవి మాత్రమే కాదని, అమెరికా దళాలు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఆడుతున్న నాటకంగా అభివర్ణించింది. భారతీయ నావికులు ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకపై అమెరికా సైన్యమే దాడులు చేసిందని ఎంబసీ పేర్కొంది. ఈ దాడుల నుంచి ప్రపంచ దేశాల దృష్టిని మళ్లించడానికే వాషింగ్టన్ ఇరాన్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఇరాన్ రాయబార కార్యాలయం పేర్కొంది. భారత్‌లోని ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ రాయబార కార్యాలయం శనివారం అధికారికంగా ఒక సుదీర్ఘ ప్రకటనను విడుదల చేసింది. గడిచిన వారం రోజులుగా అమెరికా దళాలు అంతర్జాతీయ సముద్ర చట్టాలను తుంగలో తొక్కి మూడు భారతీయ నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించాయని ఇరాన్ వెల్లడించింది. ఈ దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించారని, ఇందుకు అమెరికా పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేసింది. అమెరికా చర్యలు అత్యంత క్రూరమైనవిగా ఇరాన్ అభివర్ణించింది. అలాగే, అమెరికా– ఇరాన్ దేశాల మధ్య కుదరబోయే ప్రాథమిక అవగాహన ఒప్పందంపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పందించారు. ఈ ఒప్పందంలో అణు కార్యక్రమం, ఇరాన్‌పై ఆంక్షల తొలగింపు, హర్మూజ్ జలసంధి హోదాతో సహా పలు కీలక అంశాలు ఉంటాయని చెప్పారు. ఈ ఒప్పందం రెండు దశల్లో ఉంటుందని, మొదటి దశలో అణు అంశాలపై ఎటువంటి చర్చలు జరగలేదని, వాటిని రెండో దశకు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. ఈ అవగాహన ఒప్పందంలోని నిబంధనలను నెరవేర్చకపోతే, తుది ఒప్పందంపై సంతకాలు చేయబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ ఒప్పందంలో మొదటగా ప్రస్తావించిన అంశం ఏమిటంటే అమెరికా విధిస్తున్న నౌకాదళ దిగ్బంధనాన్ని ఎత్తివేయడం అని అరాగ్చీ స్పష్టం చేశారు. అలాగే, హర్మూజ్ గుండా వెళ్లే నౌకల నుంచి టోల్ వసూలుపై కూడా అరాగ్చీ స్పందించారు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం, హర్మూజ్ జలసంధి గుండా వెళ్లే నౌకల నుంచి టోల్ వసూలు చేయడం సాధ్యం కాదని, కానీ సేవా రుసుములను వసూలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఇరాన్‌కు నష్టపరిహారం చెల్లించే ప్రణాళిక కూడా ఒప్పందంలో ఉందన్నారు. హర్మూజ్ జలసంధి భవిష్యత్తు గతంలోలా ఉండబోదన్నారు. దీని నిర్వహణపై ఇరాన్, ఒమన్ దేశాలు త్వరలోనే ఒక ఉమ్మడి ప్రకటనను విడుదల చేస్తాయని ఆయన సూచించారు. అమెరికా దాడులపై ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ స్పందించారు.

## పాస్ పోర్ట్ సేవల్లో తెలంగాణ పోలీస్ భేష్

మొదటిపేజీ తరువాయి..

పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో అత్యుత్తమ పనితీరుకు గాను తెలంగాణ పోలీస్ శాఖకు ఈ అవార్డు లభించింది. ఈ మేరకు తెలంగాణ పోలీస్ శాఖను కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎంపిక చేసింది. ఈ అవార్డును అందుకోవాల్సిందిగా డీజీపీ సీవీ ఆనంద్‌కు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక ఆహ్వానం పంపింది. జూన్ 19న న్యూఢిల్లీలో డీజీపీ ఈ అవార్డును అందుకోనున్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జయశంకర్ చేతుల మీదుగా పురస్కార ప్రదానం జరుగనుంది. వేగవంతమైన, పారదర్శకమైన పోలీసు ధ్రువీకరణ సేవలకే ఈ గుర్తింపు లభించింది. సాంకేతిక ఆధారిత వెరిఫికేషన్ విధానం.. తెలంగాణ పోలీసులకు జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టింది. ప్రజా కేంద్రిత సేవలు, సమర్థవంతమైన పనితీరుకు మరో నిదర్శనంగా ఈ అవార్డు నిలిచింది. ఈ ఘనత దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచింది. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలకు ఈ అవార్డు ప్రేరణగా నిలవనుంది.






## హైదరాబాద్‌లో

# భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్, హైడ్రా, విద్యుత్ శాఖ, వాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ, డీజీపీ, స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

## భారత సైన్యానికి కొత్త చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్

- మొదటి పేజి తరువాయి

ఒకటైన సుదర్శన్ చక్ర కార్ప్స్‌కు కమాండర్‌గా వ్యవహరించారు. ఢిల్లీ ప్రాంత జనరల్ ఆఫీసర్ ఇన్ కమాండింగ్‌గా కూడా పనిచేశారు. ఈ సమయంలో దేశీయ, అంతర్జాతీయ సైనిక కార్యక్రమాల సమన్వయం బాధ్యతలు నిర్వర్తించారు. సైన్యాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ధీరజ్ సేథ్ కీలక పాత్ర పోషించారు. సైనిక సామర్థ్యాల పెంపు, భవిష్యత్ వ్యూహాల రూపకల్పన, దళాల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాల్లో ఆయన సేవలు విశేష గుర్తింపు పొందాయి. ధీరజ్ సేథ్ హయ్యర్ కమాండ్ కోర్స్, నేషనల్ డిఫెన్స్ కాలేజ్‌లో ఉన్నత శిక్షణ పొందారు. ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లో నిర్వహించే ప్రతిష్ఠాత్మక కమాండ్ అండ్ స్టాఫ్ కోర్స్‌లో కూడా పాల్గొన్నారు. సమకాలీన సైనిక వ్యూహాలపై ఆయనకు విస్తృత అవగాహన ఉందని అధికారులు చెబుతున్నారు.

## అర్ధరాత్రి అక్రమ మట్టి రవాణాపై పోలీసుల దాడి..!

- రెండు మట్టి లారీలు పట్టివేత.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 13,బూర్గంపాడు మండలం నుండి భద్రాచలం పట్టణానికి ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి సమయంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు మట్టి లారీలను భద్రాచలం పోలీసులు గత రాత్రి పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.
అనుమతులు లేకుండా మట్టి రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు అప్రమత్తమై చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.
పట్టుబడిన లారీలు, వాటి యజమానులు మరియు అక్రమ మట్టి రవాణాకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు మరింత విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.
ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

## జూన్ 15 నుంచి పాఠశాలలు పునః ప్రారంభానికి సిద్ధం...

- విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాము...
- మండల విద్యాధికారి తోట మల్ల రమ....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 13,భద్రాచలం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశాన్ని భద్రాచలం మండల విద్యాధికారి తోటమల్ల రమ అధ్యక్షతన నిర్వహించినారు. జూన్ 15వ తారీకు నుంచి పాఠశాలలు ప్రారంభమవుతున్నాయని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు .తాగునీటి వసతి మరుగుదొడ్లు ,పరిశుభ్రతతో పాటు ఇతర సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు , ఇప్పటికే పాఠ్యపుస్తకాలు ఆయా పాఠశాలలకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. తొలి రోజు నుంచే మధ్యాహ్న భోజనము, రాగి జావా ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు.

## తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా దోసపాటి.

- ప్రమాణ స్వీకారం చేసిన ఎస్ కె టి గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వరావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 13,తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఎస్ కె టీ గ్రూప్ సంస్థల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరావు.. భక్తుల కోసం తిరుమలలో తెలంగాణ భవనం నిర్మాణం చేయదలిచి దాని కోసం చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు అమరవది లక్ష్మి నారాయణ ఆంధ్ర ప్రదేశ్ రాజకీయవేత్త ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్ చేతుల మీదుగా తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా నియామక పత్రం అందుకున్న ఎస్ కె టీ గ్రూప్ సంస్థల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరావు. ఈ సందర్భంగా దోసపాటి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి తిరుపతిలో తెలంగాణ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ గా బాధ్యతలను వమ్ము చేయకుండా తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ భక్తుల కొరకు తిరుపతిలో భవన నిర్మాణం చైర్మన్గా బాధ్యతలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లాల నుండి ఆర్య వైశ్యులు పాల్గొన్నారు

# గ్రామ రహదారుల అభివృద్ధికి సహకరించాలి

గ్రామ సామాజిక సేవాకర్త ధరావత్ నరసింహ

చింతలపాలెం మండలం సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మండల పరిధిలో ఉన్నఎర్రకుంట తండా గ్రామానికి చెందిన రైతులు మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ నిర్మాణం కోసం తమ భూములను కోల్పోయి ప్రాజెక్టుకు సహకరించామని తెలిపారు. అయితే గ్రామంలోని రహదారులు చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పైప్‌లైన్ పనుల సందర్భంగా లభించిన మట్టిని గ్రామ రహదారులపై వేయించి రాకపోకలకు అనువుగా మార్చాలని లిఫ్ట్ కాంట్రాక్టర్లకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన గ్రామాలకు ప్రాధాన్యతనిస్తూ కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో రైతులు పాడియా శంకర్, లావూరి వెంకటేశ్వర్లు, వంకుడోతు రాముడు, భూక్య శంకర్, బంజారా జేఏసీ నాయకులు ధరావత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా పార్టీ అధ్యక్షులు జన్మదిన వేడుకలు

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి

గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలను గరిడేపల్లి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. హుజూర్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా కడియం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, సూర్యాపేట బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులుబడుగులలింగయ్య యాదవ్ సామాజిక న్యాయం, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ గుర్తుంచుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు



చోటుచేసుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బడుగు లింగయ్య యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్‌ను పంపిణీ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రధాని సైదులు, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, హుజూర్‌నగర్ నియోజకవర్గ నాయకులు పెండెం వెంకట రాములు, షేక్ రాజమహమ్మద్, బండ్ల గోపాల్, మామిడి కాశి అంజయ్య, పెండెం వినోద్, పెండెం శంకర్, పెండెం శ్రీను, పెండెం ధనయ్య, రెబ్బ శివ, ఆదం, పిట్ట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో నూతన గ్రామపంచాయతీ బిల్లింగ్ శంకుస్థాపన



జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామంజిగౌడ్

గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మండల పరిధిలో ఉన్న రాయినిగూడెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ గ్రామ సర్పంచ్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్
తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాలలోమౌలిక సదుపాయాలు ఉన్నాయని దృష్టిలో పెట్టుకొని మారుమూల గ్రామాలకు రోడ్లు అయితేనేమి ఎస్సీ కమ్యూనిటీ హాల్ అయితేనేమి గ్రంథాలయాలు అయితేనేమి గ్రామపంచాయతీ బిల్డింగులు అయితేనేమి అంగన్వాడిబిల్డింగులు అయితేనేమ విలేజి లల్లో ఏది ప్రాబ్లం ఉందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిదృష్టికి తెలియపరచగానే వెంటనే శాంక్షన్ చేసి మారుమూల గ్రామాలలో బిల్డింగులు శాంక్షన్ చేపిస్తున్న అపర భగీరథుడు మన మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో రాయినిగూడెంలో గ్రామపంచాయతీ బిల్డింగ్ శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఏఈ కీత కళ్యాణ్ మరియుపిఎసిఏ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ మాజీ ఎంపిటిసి బాల్దూరి సందీప్ మాజీ సర్పంచ్లు కడప దేవదానం దోసపాటి స్వరూపాభిక్షం గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు శంభయ్య యూత్ అధ్యక్షుడు గుండు అశోక్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు గుండు లక్ష్మమ్మ గురవయ్య అమరారపు తిమోతి రాజు గుండు ఉషారాణి పిడమర్తి ఈశ్వరమ్మ శ్రీనివాస్ రాచమల్ల శ్రీకాంత్ కాంపాటి రాజు మేకపోతుల రాంబాబు గుండు అంజయ్య బాలయ్య గుండు వెంకన్న గంట లింగయ్య మరియు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పులిపలుపుల రాములు గౌడ్ .... సౌజన్యంతో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేత.

సికే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 13.వలిగొండ మండలం, మొగిలిపాక గ్రామానికి చెందిన మన మూగ, చెవిటి సోదరుడు మచ్చ కృష్ణ (తండ్రి: నరసింహ) ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పైకప్పు కొరకు 40.000 వేలు విలువచేసే ఇనుము సామాగ్రిని తన సొంత ఖర్చు తో ఇప్పించారు
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య , మరియు నిషాకర్ రెడ్డి , ఉక్కుర్తి ఎల్లయ్య, సింగం శ్రీను ముద్దసాని నవీన్ రెడ్డి మొగిలి పాక పరశురామ్ చెన్నారం మహేష్ ఉక్కుర్తి నవీన్ మొగిలిపాక శ్రీకాంత్ గుండాల సాయిరాం తొండల కార్తిక్ జడిగ గణేశ్ భీమనబోయిన



సాయికుమార్ జడిగా బన్నీ పాల్గొన్నారు. పేద, దివ్యాంగ కుటుంబానికి కొండంత అండగా నిలిచిన రాములు గౌడ్ కి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుని సన్మానించిన కెర్చుపల్లి నాయకులు.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 13.నూతన అధ్యక్షులకి సన్మానం చేయడం జరిగింది మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్, వలిగొండ టౌన్ అధ్యక్షులు పోలేపాక జానకి రాము గారికి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి లోడే శ్రీకాంత్, మండల సీనియర్ నాయకులు బర్మా జంగయ్య, ఉంగురాల సోమయ్య,గ్రామశాఖ ఉపాధ్యక్షులు ఏనుగు జంగారెడ్డి,గ్రామశాఖ కార్యదర్శి చిన్నం రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు దయ్యాల బాల వికాస్ పాల్గొన్నారు

## ఎలెక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ భద్రాచలం రెండవ నూతన కమిటీ ఎన్నిక.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 13, సర్వ సభ్యసమావేశంలో పాల్గొన్న 20 మంది ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఏకగ్రీవంగా నూతన కమిటీ నీ ఎన్నుకున్నారు రెండవ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు కుప్పాల నాగరాజు,గౌరవ సలహాదారులు పూనెం ప్రదీప్ ఆధ్వర్యంలో రెండవ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.రెండవ నూతన కమిటీ ఎలెక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పోకల శ్రీనివాస్ ,కార్యదర్శిగా చెట్టి జస్వంత్ , కోశాధికారి గా లంకా రాజేష్ ,ఉపాధ్యక్షుడు తమ్మల్ల రాజేష్ ,సహాయ కార్యదర్శిగా పోలిశెట్టి రాజు (స్వతంత్ర టీవీ) ప్రతినిధులను ఎన్నుకున్నారు. గత ఏడాది మీడియా ప్రెస్ క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో బాధ్యతలు నిర్వహించిన మొదటి కమిటీ ధన్యవాదాలు తెలిపారు. .
ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న కొత్త కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో అందరికీ అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి,అధికారులకు తెలియచేస్తూ ప్రజా సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేస్తామని నూతన కమిటీ తెలిపారు.
ప్రజా సమస్యలను మీడియా ప్రెస్ క్లబ్ కి తెలియచేయాలని,మీడియా ప్రెస్ క్లబ్ అందుబాటులో ఉంటుంది అని తెలిపారు...

## పోరాడి సాధించిన తెలంగాణరాష్ట్రంలో మహిళలలకు భద్రత కరువు

- బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు గుగులోతు నీలా హేమ్లా నాయక్




గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు ఉద్యమాలు చేసి పోరాడి సాధించిన తెలంగాణరాష్ట్రంలో మహిళల భద్రత కరువైందని బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు గుగులోతు నీలా హేమ్లా నాయక్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని చెబుతున్నారు కోటీశ్వరులు చేయడం కాదు. ముందు వారిపై సరైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ మహిళలకు ఇచ్చినటువంటి నాటి హామీలునుంచి మహిళలపై దాడులు అగహిత్యాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు అంగన్వాడీ సిబ్బంది కి వేతనాలు రాక ఆకలితో అలమటిస్తున్నారని వాపోయారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైంది. మహిళలకు యువకులకు ఇస్తామన్న 2500 రూపాయలు,స్కూటీలు,తులం బంగారం కౌలు రైతులకు 12000 వృద్ధాప్యంలో నాలుగు వేలు ఏమయ్యాయని ప్రశ్నించారు తక్షణమే ఇవ్వాలని ఇవ్వని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ధర్నాలు రాస్తురోకలు చేస్తామని హెచ్చరించారు.

# పూటన్‌పల్లి వద్ద కోర్టు నిర్మాణం చేపట్టాలి

**-విద్యార్థి, యువజన సంఘాల నాయకులు...**

**జోగులాంబ గద్వాల్, సి కె న్యూస్ జూన్ 13:** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని పూటన్‌పల్లి సమీపంలో ప్రతిపాదిత కోర్టు స్థలాన్ని ఈరోజు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పూటన్‌పల్లి ప్రాంతంలో కోర్టు నిర్మాణం చేపడితే జిల్లా ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే కోర్టు నిర్మాణం వల్ల ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెంది, వ్యాపార మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమై గద్వాల్ పట్టణ అభివృద్ధికి దోహదపడుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే కోర్టు నిర్మాణ పనులను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ౹ాణాఖ జిల్లా అధ్యక్షులు హాలింపాష, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ గద్వాల్ జిల్లా నాయకులు జమ్మిచేడు కార్తీక్, ఖాఖీ× రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్‌పల్లి రంగస్వామి, ఎచీూఖీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాన్,ౌూ జిల్లా అధ్యక్షుడు బిరిల్లి దానయ్య, మహేష్, పరుశరామ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## భీమలింగం కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను వెంటనే తొలగించాలి సీపీఎం డిమాండ్.



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 13.** వలిగొండ నుండి తుర్కపల్లి మీదుగా పాలడుగు వరకు ప్రవహించే భీమలింగం కాల్వలో విపరీతంగా పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకు,చెత్తాచెదారాన్ని వెంటనే అధికారులు స్పందించి తొలగించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్,మెరుగు వెంకటేశం లు డిమాండ్ చేశారు.

శనివారం రోజున సీపీఎం వలిగొండ మండల,పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు కాల్వ ప్రవహించే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాల్వ అంతా గుర్రపుడెక్క మొక్కలతో నిండిపోయి, నీటి ప్రవాహానికి తీవ్ర అంతరాయం కలిగిస్తున్న దుస్థితిని వారు పరిశీలించారు.

దఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమ లింగం కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకు వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయి అన్నారు కాల్వ పొడవునా గుర్రపుడెక్క ఆకు దట్టంగా పేరుకుపోవడం వల్ల సాగునీరు ముందుకు సాగకుండా నిలిచిపోతోంది. దీనివల్ల రైతులకు సకాలంలో నీరందక తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని వెంటనే అధికారులు స్పందించి గుర్రపు డెక్క ఆకును తొలగించాలని డిమాండ్ చేశారు మరోవైపున వలిగొండ పట్టణంలో ఈ గుర్రపు డెక్క ఆకుతో నీరు కలుషితమవుతుండడం వల్ల , దోమల వ్యాప్తి చెందుతాయని ప్రస్తుతం వర్షాకాల సీజన్ రావడంతో ప్రజలకు విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక యంత్రాంగం యుద్ధప్రాతిపదికన స్పందించి జెసిబి యంత్రాల ద్వారా కాల్వను శుభ్రం చేయించాలని కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,మండల,పట్టణ నాయకులు,కొండూరు సత్తయ్య, రాధారపు మల్లేశం,శీలం ఇందిర,వేముల లక్ష్మయ్య,ద్యాన బోయినయాదగిరి,ఆలకుంట్ల నరసింహ,బొడ్డు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ ని సన్మానించిన చింతకాని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని పోలీస్ స్టేషన్ కు ఇటీవల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శ్రీ జి నరేష్ ని శనివారం నాడు చింతకాని మండల తెలుగుదేశం పార్టీ బృందం వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై ని శాలువతో సత్కరించడం జరిగినది . చింతకాని మండలంలో పోలీసు వారు ప్రజలకు సేవ చేయటంలో సమర్థవంతంగా పనిచేస్తారని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేలు కుంట్ల శ్రీనివాసరావు మండల సీనియర్ నాయకులు నన్నక గోపాలరావు మండల ఉపాధ్యక్షులు నన్నక రామారావు మండల కోశాధికారి మల్లెల సత్యనారాయణ మండల తెలుగు రైతు నాయకులు పెంట్యాల రామారావు మండల కార్యనిర్వాహక కార్యదర్శి కూచిపూడి సుధాకర్ మరియు మండల గ్రామ శాఖల నాయకులు కొండా దుర్గా శంకర్ బండి ప్రసాద్ కూచిపూడి సతీష్ పగిడిపల్లి పానకాలు ఎస్కే జానీ మియా శీలం బలరామకృష్ణ నెల్లూరి శేషగిరి తాళ్లూరి రాము పండగ నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొని ఎస్ఐ ని అభినందించడం జరిగినది

## ఖాకీ యూనిఫామ్‌లో ఉన్న ఒక సామాన్య దైవం మన చంద్రయ్య సమాజం నిద్రపోతున్నప్పుడు ఆయన కళ్ళు మేల్కొంటాయి....

**బాధితుడి కన్నీరు తుడవడానికి ఆయన అడుగులు పరుగు తీస్తాయి.**



**సి కె న్యూస్ జూన్ 13:** పోలీస్ అంటే కేవలం లాఠీ పట్టుకుని భయపెట్టేవాడు కాదు...కష్టాల్లో ఉన్నవాడికి కొండంత అండగా నిలబడేవాడు అని గద్వాల్ ప్రజలకు నిరూపించిన నిజమైన హీరో కానిస్టేబుల్ చంద్రయ్య ఐదేళ్లుగా ఒకే స్టేషన్‌లో, ఒకే విభాగంలో (జతీఅవఎ ఱవవవష్ఱశీఅ) అంతటి నమ్మకాన్ని కాపాడుకుంటూ రావడం వెనుక ఎన్ని త్యాగాలు ఉన్నాయో ఆ దేవుడికే తెలియాలి.

ఆస్తి పోతే ప్రాణం పోయినట్టుగా ఏడ్చే పేదవాడి గుండె నిబ్బరం ఆయన దొంగతనం జరిగి పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన ఏ సామాన్యుడైనా సరే.. "నా కష్టం అంతా పోయింది సార్" అని ఏడిస్తే, "నేనున్నాను" అని భుజం తట్టి, ఎస్ఐ మార్గదర్శకత్వంలో క్రైమ్ సీన్‌కు వెళ్తారు చంద్రయ్య వందల మంది తిరిగే ఆ గద్వాల్ టౌన్‌లో, ఎక్కడో ఒక మూల ఉండే చిన్న క్లూని పట్టుకుని,కంటికి కనపడని దొంగను పక్కాగా ఊహించడం ఆయన నైపుణ్యానికి నిదర్శనం. రికవరీ అయిన సొత్తును తిరిగి తీసుకున్నప్పుడు ఆ బాధితుల కళ్ళలో వచ్చే ఆనంద బాష్పాలే చంద్రయ్య అసలైన ప్రమోషన్లు!

కంటి నిండా నిద్ర లేదు... ఒంటి నిండా అలసట లేదు. ఆ ఫ్లైఓవర్ మర్డర్ కేసును ఒక్కసారి గుర్తుచేసుకుంటే ఒళ్ళు గగుర్పొడుస్తుంది. చేతిలో ఎలాంటి మొబైల్ ఆధారాలు లేవు, క్లూస్ లేవు. కానీ చంద్రయ్య గుండెల్లో మాత్రం "నేరస్తుడు తప్పించుకోకూడదు" అనే కసి ఉంది. ఊరంతా హాయిగా నిద్రపోతున్న అర్ధరాత్రులలో... పదుల సంఖ్యలో ప్రైవేట్ సీసీ కెమెరాల ఫుటేజీలను తెప్పించుకుని, కంప్యూటర్ స్క్రీన్ ముందు కళ్ళు కాయలు కాచేలా చూస్తూ గడిపిన ఆ రాత్రులు ఆయన డెడికేషన్‌కు నిలువెత్తు సాక్ష్యం. ఆ కఠోర శ్రమే చివరికి నిందితుడి మెడకు ఉచ్చు బిగించింది. ఒక తల్లి ప్రాణాన్ని నిలిపిన రక్షకుడు. నిజంగా ఆ మైనర్ బాలిక మిస్సింగ్ కేసు విన్నప్పుడు ప్రతి ఒక్కరి కళ్ళు చెమర్చుతాయి. వారం రోజులుగా తిండి తిప్పలు మానేసి,నా బిడ్డ ఏమైపోయిందో" అని గుండెలు పగిలేలా ఏడుస్తున్న ఆ కన్నతల్లి ఆర్తనాదం చంద్రయ్య ని కదిలించింది. 30 నుండి 40 సీసీ కెమెరాలను జల్లెడ పట్టి బస్టాండ్ కెమెరాలో సరిగ్గా కనపడీ కనపడని ఆ చిన్న నీడను బట్టి, ఆ పసిపాప హైదరాబాద్ బస్సు ఎక్కిందని కనిపెట్టడం మానవాతీతమైన శ్రమ! హైదరాబాద్ లాంటి మహా సముద్రంలో, సీబీఎస్ బస్టాండ్ వద్ద నిందితులను ట్రాక్ చేసి, ఆ అమ్మాయిని సురక్షితంగా తీసుకొచ్చి వాళ్ళ అమ్మ ఒడికి చేర్చినప్పుడు ఆ తల్లి చంద్రయ్య కి మనసులోనే గుడి కట్టి ఉంటుంది.

సెల్యూట్ చంద్రయ్య మీరు కేవలం డ్యూటీ చేయడం లేదు చట్టంపై, పోలీస్ వ్యవస్థపై సామాన్యుడికి ఉన్న నమ్మకాన్ని కాపాడుతున్నారు. పై అధికారుల నమ్మకాన్ని నిలబెడుతూ, గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన మీ అంకితభావానికి, మీ కఠోర శ్రమకు, మీ నిరంతర త్యాగానికి గద్వాల్ ప్రజల తరపున శిరస్సు వంచి నమస్కరిస్తున్నాము!

## ఘనంగా శ్రీ కోట మైసమ్మతల్లి పండుగ వేడుకలు







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గంగాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ కోట మైసమ్మతల్లి పండుగ వేడుకలను ఆలూరు భగవంతరెడ్డి కుమార్తెలు ఆధ్వర్యంలో వేద పండితుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు తెల్లవారుజాము నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు జరిపి ప్రత్యేక పూలతో అందంగా అలంకరించారు కోట మైసమ్మ తల్లి అమ్మవారు ఎంతో మహిమ కలిగి ఉన్నదని భక్తులు కోరిన కోరికలు తీర్చే ఈ అమ్మవారి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వనపర్తిలో 'జ్ఞాన చైతన్య బస్సు యాత్ర' ప్రారంభం

- ఎంపీ మల్లు రవి జెండా ఊపారు



**సి కే న్యూస్ వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'జ్ఞాన చైతన్య బస్సు యాత్ర' వనపర్తి జిల్లా కేంద్రంలో ఉత్సాహంగా ప్రారంభమైంది.

తెలంగాణ ఎంపీల ఫోరం కన్వీనర్, నాగర్‌కర్నూల్ ఎంపీ డా. మల్లు రవి, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ శెట్టితో కలిసి యాత్రకు జెండా ఊపారు.

ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ, రాజ్యాంగం కల్పించిన హక్కులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ సహా అన్ని వర్గాలకు అందాలనేదే తమ లక్ష్యమని తెలిపారు. సామాజిక న్యాయం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారతపై ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ యాత్ర ఉద్దేశమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా,



- యువ నాయకుడు, గొల్ల ప్రభు
- యువతకు పెద్దపీట కల్పిస్తున్న
- బిసి జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

**సి కే న్యూస్** చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన, గోల ప్రభు మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుని గా నియమితులయ్యారు, బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య వారికి కరపత్రం అందజేశారు, గోల ప్రభు మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత కల్పించిన, బిసి సంక్షేమ జాతీయ అధ్యక్షులకు, రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లా అధ్యక్షులు, నమస్కరిస్తున్న, తను మాట్లాడుతూ, నాపై ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు నమ్మకంగా బీసీ సంక్షేమ సంఘాని బలోపేతం చేస్తానని తెలుపుతూ అందరిని కలుపుకొని బీసీ సంక్షేమం పట్ల నమ్మకంగా పనిచేస్తానని తెలిపారు, ముఖ్యంగా చేగుంట మండల ప్రజలకు మరియు చేగుంట బీసీ సంక్షేమ సంఘం సభ్యులకు, మెదక్ జిల్లా బిసి సంక్షేమ ప్రజలందరికీ మరొక్కసారి శిరస్సు మంచి నమస్కరిస్తున్న, ఈ అవకాశం కల్పించిన ఈ పెద్ద బాధ్యతను, భారంగా కాకుండా బాధ్యతగా స్వీకరిస్తున్న, బీసీల హక్కుల పరిరక్షణ సంక్షేమం కోసం కృషి చేస్తానని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో

బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, డాక్టర్ ఆర్ అరుణ్ కుమార్ బీసీ జాతీయవర్కింగ్ ప్రెసిడెంట్, పి. మనోజ్ కుమార్ గౌడ్, జాతీయ ఉపాధ్యక్షుడు టి. కిషోర్ బీసీ జాతీయ యువజన విభాగం అధ్యక్షుడు

ఎం. రమేష్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ లలిత,బీసీ కన్వీనర్ మేకల రాములు, బీసీ జాయింట్ యాక్షన్ కన్వీనర్ వంశీ, చేగుంట మండల్ ప్రజలు పాల్గొన్నారు,

## రేపల్లెవాడ గ్రామంలో మధ్యలో ఉన్న11 కెవి విద్యుత్ ట్రాన్స్ఫారం లైన్ ఊరు బయటికి మార్చండి

- రేపల్లెవాడ గ్రామస్తులు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకి వినతిపత్రం అందజేయటం జరిగింది
- గత పది సంవత్సరాల నుండి చెప్తున్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామంలో 11 కెవి విద్యుత్ ట్రాన్స్ఫారం తీగలు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి వర్షాకాలం ఉరుములు మెరుపులకే ట్రాన్స్ఫారం దగ్గర పేలుళ్లు సంభవిస్తున్నాయి చుట్టుపక్కల ఉన్న ప్రజలు భయాందోళన గురవుతున్నారు కావున దీన్ని ఊరు బయటకి షిఫ్ట్ చేయాలని గత పది సంవత్సరాల నుంచి వేడుకుంటున్నారు దయచేసి అధికారులు స్పందించండి ఉప ముఖ్యమంత్రివర్యులు విద్యుత్ శాఖ మరియు ఆర్థిక ప్రణాళిక శాఖ మల్లు బట్టి విక్రమార్క కి కూడా దీనికి సంబంధించి లెటర్ ఇయ్యటం జరిగింది కానీ అధికారుల స్పందించట్లేదు దయచేసి విద్యుత్తు లైను ఊరు బయటకు మార్చండి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## గద్వాల్ జిల్లాలో కోర్టు నిర్మాణం ప్రజల కోసం నిర్మించాలి...





**సి కె న్యూస్** కానీ ప్రజాధనాన్ని నాశనం చేయడం కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం కోర్టు నిర్మాణం ఫుటాన్ పల్లి దగ్గర చేయడం న్యాయం కాదు,సమంజసం కాదు. గద్వాల నడిబొడ్డులోనే కోర్టు నిర్మాణానికి స్థలం కలదు. అయినా సరే కోర్టు నిర్మాణం గుట్టలకెందుకు అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు బాగుపడడం కోసమే ఇదంతా గద్వాల జిల్లా ప్రజల సౌకర్యార్థం కాదు. గద్వాల నడిబొడ్డిలోనే కోర్టు నిర్మాణం చేయాలి. గద్వాల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఒక్కసారి కోర్టు నిర్మాణం గురించి లోతుగా ఆలోచించాలని సోషల్ మీడియా ద్వారా విన్నపం తెలియజేస్తున్నాంపుటాన్పల్లి దగ్గర కోర్టు నిర్మాణం జరగని పని కోర్టు నిర్మాణం కోసం ప్రభుత్వం వెచ్చించిన 108 కోట్లను వృధా కానివ్వం.

## వి వో ఏల మీటింగ్‌లో పాల్గొన్న ఉపసర్పంచ్ రత్నం కవిత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 13,** భద్రాచలం నియోజకవర్గంలోని డ్రైవర్స్ కాలనీ 16వ వార్డులో నిర్వహించిన వివో ఏల సమావేశంలో ఉపసర్పంచ్ రత్నం కవిత పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పలు సమస్యలను ఉపసర్పంచ్ దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని రత్నం కవిత హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

అనంతరం ఉపసర్పంచ్ రత్నం కవితని కాలనీవాసులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో 17వ వార్డు సభ్యులు సున్నం భూలక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


## చింతకాని నూతన ఎస్సై జి. నరేష్‌కు బీజేపీ నాయకుల శుభాకాంక్షలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : చింతకాని పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి. నరేష్‌ను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ బీజేపీ నాయకులు తమ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల బీజేపీ అధ్యక్షుడు కొండా గోపి, మండల ప్రధాన కార్యదర్శులు ఇమ్మడి సత్యనారాయణ, గోదా మంగయ్య, సీనియర్ నాయకులు అనగాని రామారావు, కోరిపల్లి శీను, కొండ వెంకన్న, వలను కొండ నరసింహారావు, వేముల ఎల్లయ్య, బుర్ర శ్రీనివాసరావు, బక్క సత్యమూర్తి, బీజేపీ యువ మోర్చా నాయకులు సత్తెనపల్లి గోపి, ముంతా సిద్ధార్థ్, చింతాల నరేష్, చిర్రా నాగరాజ్, చింతాల తాతారావు, చింతాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బండి వెంకటేశ్వర్లుకు చింతకాని మండల మీడియా సభ్యులు ఘన నివాళులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని : చింతకాని మండలం తిర్లాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు బండి రామారావు తండ్రి, దివంగత బండి వెంకటేశ్వర్లు దశదిన ఖర్మ కార్యక్రమం శనివారం గ్రామంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన చింతకాని మీడియా సభ్యులు అంబటి శాంతయ్య,శెట్టి సురేష్ , గడ్డం విజయ్, వేర్పుల కోటేశ్వరరావు, సందీప్ రెడ్డి,తిర్లాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తదితరులు బండి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, బండి వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గ్రామ అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ పలువురు నివాళులు అర్పించారు.

## మహిళ మెడలో నుంచి, బంగారు గొలుసు, దొంగలు దోపిడి,

**వాకింగ్ వెళ్లిన మహిళకు అడ్రస్ అడిగి మెడలో నుంచి బంగారు గొలుసు దోపిడి,**



**జూన్ 13 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో శనివారం తెల్లవారుజామున మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు దొంగలు దోపిడి చేశారు, వాకింగ్ ముగించుకొని ఇంటికి వస్తున్న ధనలక్ష్మి అనే మహిళను ద్విచక్ర వాహనం పై వచ్చిన ఇద్దరు దుండగులు అడ్రస్ అడిగినట్లు మాట్లాడారు అనంతరం ఆమె మెడలోని బంగారు పూసలతాడును లాక్కొని ప్రయత్నం చేశారు, మహిళ ప్రతిఘటించడంతో సగం పుస్తెలతాడును తీసుకొని పరారయ్యారు బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసు దర్యాప్తు చేపట్టారు,

# బండి వెంకటేశ్వర్లు దశదిన కర్మలో పాల్గొన్న బి.ఆర్.ఎస్ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మధిర నియోజకవర్గం, చింతకాని మండలం, తిర్లాపురం గ్రామం లో బండి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. తిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.

గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... తిర్లాపురం గ్రామ లో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసి గ్రామపంచాయతీ ఎన్నికల్లో నన్ను వెన్న తట్టి తట్టి గెలిపించి నాకు విజయం సంకూర్చావ్. మీలాంటి వ్యక్తిని ఎప్పుడు గుర్తుపెట్టుకుంటాను. నిస్సందేహంగా, సమాజ శ్రేయస్సు కోసం నివాసం ఉంటున్న సొంత స్థలాన్ని గ్రామపంచాయతీ కార్యాలయానికి దానం చేయడం ఎంతో అభినందనీయం. నేటి తరానికి ఆదర్శప్రాయమైన గొప్ప స్ఫూర్తిదాయకమైన నిర్ణయం. ఇలాంటి సేవా దృక్పథం వల్ల గ్రామాభివృద్ధి తోడ్పడిన మొదటి వ్యక్తి మీరే,శాశ్వత గుర్తింపు భూమిని బహుకరించిన దాతల పేరు మీద గ్రామపంచాయతీ కార్యాలయం భవనం ఉండడం వల్ల, వారి త్యాగం తరతరాలుగా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఈ సందర్భంగా తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో తిర్లాపురం బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు,తిర్లాపురం బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు, బీసీ స్టూడెంట్స్ యూనియన్ ఓయూ అధ్యక్షుడు గోద రవీందర్,తిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బండి సైదులు, బండి తిరుపతిరావు,బండి గోపీనాథ్, చింతల రామకృష్ణ ,మడిపల్లి రామకృష్ణ , మడిపల్లి మంగరావు, మడిపల్లి సైదులు,మరీదు భూపతి రావు ,మరీదు రామ్ –లక్ష్మణ్ , గోగుల ఆనంద్ , నరాల వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

## బండి వెంకటేశ్వర్లుకు పూలు మాల వేసి నివాళులర్పించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మరియు డిసిసి మాజీ చైర్మన్ కూరకాల నాగభూషణం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం తిర్లాపురం గ్రామంలో బండి నాగేశ్వరరావు ఎమ్మార్వో తిర్లాపురం మాజీ మాజీ సర్పంచ్ బండి రమాదేవి రామారావు తండ్రిగారైన కీర్తి కీర్తిశేషులు బండి వెంకటేశ్వర్లు దశదినకర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు తెలియజేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ మదిర ఇంచార్జ్ లింగాల కమల్ రాజు డిసిసి మాజీ చైర్మన్ కు రాకులు నాగభూషణం జిల్లా నాయకులు మంకిన రమేష్ మధిర మార్కెట్ చైర్మన్ మాజీ చిత్తర్ నాగేశ్వరావు టిఆర్ఎస్ మండల నాయకులు వంకాయలపాటి లచ్చయ్య బొడ్డు వెంకట రామారావు గురజాల హనుమంతరావు స్వామినేని అప్పారావు కోమట్ల గూడెం సర్పంచ్ పరిశుద్ధ రావు తెల దిర్లాపురంసర్పంచ్ చాపలమడుగు వీరబాబుగడ్డం శ్రీనివాసరావు మాజీ సర్పంచులు చాట్ల సురేష్ తిరుపతి కొండలరావు మరీదులక్ష్మీ నారాయణ పర్సాగని వీరబాబు కృష్ణ ప్రసాద్ కోలేటి రాద య్య ఎస్.కె మీ రా సాహెబ్ నాదెల వెంకటేష్ గోగుల నరసరావు గోదా రవీందర్ పలిండి కొండలు తదితరులు పాల్గొని నివాళులర్పించిన టిఆర్ఎస్ మండల నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు అందరూ కార్యక్రమం పాల్గొన్నారు

## బండి వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమం పాల్గొన్న చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తిర్లాపురం గ్రామస్తులు కీర్తిశేషులు శ్రీ బండి వెంకటేశ్వర్లు దశదినకర్మ హాజరై అతని చిత్రపటం వద్ద పుష్పగుచ్చాలను వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్కేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు నాగులవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలస్యం బసవయ్య నాగులవంచ గ్రామ పెద్దలు సిలివేరు సైదులు తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ శాఖ మంత్రి దృష్టి శూన్యం?




- "దొంగల పాలవుతున్న గ్రామపంచాయతీ శాఖ"
- "పంచాయతీల్లో 'చేతివాటం."
- "దొంగల పాలవుతున్న పంచాయతీ ఆస్తులు!"
- "పంచాయతీ శాఖలో యథేచ్ఛగా దొంగల రాజ్యం.. అడ్డు అదుపు లేని విక్రయాలు"

**"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్."** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం మినీ గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పంచాయతీ ఆస్తులు రక్షణ కరువై దొంగల పాలవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల దృష్టి లోపాలు దొంగలకు వరంగా మారాయి. నాడు గ్రామాల అభివృద్ధి కోసం కొనుగోలు చేసిన ట్రాక్టర్ ట్రక్ మాయమైతే.. నేడు పల్లె ప్రకృతి వనాల గేట్లు, గ్రిల్స్ సైతం దొంగిలిస్తున్నారు. ప్రత్యేక పంచాయతీగా మారినా గ్రామస్తుల తిప్పలు మాత్రం తప్పడం లేదు.

గతంలో పంచాయతీ పరిధిలో చెత్త సేకరణ, ఇతర పనుల కోసం కొనుగోలు చేసిన ట్రాక్టర్ ట్రక్, మరియు ఇంజన్ విడిభాగాలు మాయమయ్యాయి. ఇప్పుడు ఏకంగా పల్లె ప్రకృతి వనం, రక్షణగా ఏర్పాటు చేసిన ఇనుప గేట్లు, ఫెన్సింగ్ పిల్లర్లను రాత్రికి రాత్రే దొంగిలిస్తున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఆస్తులు ఇలా కళ్లముందే మాయమవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు..

గ్రామాల్లో ఇంత జరుగుతున్నా పంచాయతీ రాజ్ శాఖ, ఉన్నతాధికారుల నిఘా పూర్తిగా శూన్యమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిధుల కొరతతో ఇప్పటికే సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సతమతమవుతుంటే, ఉన్న ఆస్తులను కూడా కాపాడుకోలేని దుస్థితి నెలకొంది. పైస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే దొంగలు రెచ్చిపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు..

మండల కేంద్రాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ దొంగిలించిన ఇనుము, స్క్రాప్ సామాగ్రిని కొనుగోలు చేసే వ్యాపారులపై ఎలాంటి నిఘా లేదు. దొంగతనం చేసిన వస్తువులను యథేచ్ఛగా స్క్రాప్ దుకాణాల్లో తక్కువ ధరకే విక్రయిస్తున్నా, సంబంధిత అధికారులు గానీ, సర్పంచ్‌లు గానీ తనిఖీలు చేయడం లేదు. కొనుగోలు దారులకు అడ్డు లేకపోవడంతోనే దొంగల ఆగడాలు మరింత పెచ్చుమీరుతున్నాయి..

పెద్ద గ్రామాలను విభజించి, ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేస్తే సమస్యలు తీరుతాయని భావించిన ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. ప్రత్యేక పంచాయతీలు వచ్చినా మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారు. వీధి దీపాలు వెలగకపోవడం, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ లేకపోవడంతో దొంగలు సులభంగా తమ పని కానిచ్చేస్తున్నారు. ఇకనైనా పంచాయతీ మంత్రి ఇలాంటి విషయాలపై అవగాహన కలిగి జరుగుతున్న విపత్తుల నుంచి పంచాయతీ శాఖలను కాపాడాలి అని గ్రామస్తులు కోరుతున్నారు..

## బండి వెంకటేశ్వర్లు కు ఘన నివాళి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తిర్లాపురం గ్రామానికి చెందిన క్రీస్తు శేషులు శ్రీ బండి వెంకటేశ్వర్లు దశదినకర్మ కార్యక్రమానికి హాజరై....

ఆయన చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళులర్పించి, ఆయన సేవలు స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఈ యొక్క కార్యక్రమంలో చింతకాని సర్పంచ్ మరియు రైతుబజార్ డైరెక్టర్ మనోహర్ బాబు,
రైతుబజార్ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి, తన్నీరు రాజేందర్, బొగ్గారాపు సీతారాములు మరియు తదితరులు పాల్గొన్నారు.



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల్**

ఈరోజు మల్లకల్ మండలంలో మడివాలెశ్వరుడి కమిటీ హాల్ నందు రజక కులస్తులు అందరూ హాజరైనారు

జిల్లా అధ్యక్షులు చిన్నపాటి రజక నరసింహులు మాట్లాడుతూ

ఖమ్మం జిల్లా, తల్లంపాడు గ్రామానికి చెందినహిందూ (చాకలి కులస్థుల) దంపతుల 12 ఏళ్ల చిన్నారి తో కలిసి...ఖమ్మం రాపర్తి నగర్ లోని అపార్ట్మెంట్లో పనిచేసుకుంటున్న వారి తాతగారు అమ్మమ్మ గార్ల దగ్గరకు వేసవి సెలవులకు రావడం జరిగింది.

అదే అపార్ట్మెంట్లో 3అం ఫ్లోర్ లో ఉంటున్న 50 ఏళ్ల వయసున్న గౌస్ పాషా ఆ చిన్నారిని అదే అపార్ట్మెంట్ పైకి తీసుకువెళ్లి రెండు చేతులు కట్టివేసి అత్యాచారం చేసి అత్యంత హేయంగా ఇబ్బందులకు గురిచేయడం జరిగింది....

బయట వారికి తెలుస్తుందని భయంతో, తప్పును దాచి పెట్టే నెపంతో ఆ చిన్నారిని చంపెదమని అపార్ట్మెంట్ పైనుండి కిందికి తోసెయ్యడంతో..... ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం అత్యంత విషమంగా ఉంది. పూర్తిగా లోపల అవయవాలన్నీ కూడా విరిగిపోయిన పరిస్థితి...

ఈ నేరానికి క్రూరమైన పాల్పడిన గౌస్ పాషా ను ఎన్కౌంటర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సోమవారం రోజున జిల్లా కలెక్టర్ గారిని జిల్లా ఎస్పీ గారిని కలవాలని కోరారు

అదేవిధంగా వచ్చేనెల జూన్ హైదరాబాదులో ఎల్బీనగర్ చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి రజక సోదరులందరూ హాజరుకావాలని ఆయన కోరారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉపేరు ఆంజనేయులు ధరూరు మండల అధ్యక్షులు సవారన్న ఇందువాసి నరసింహులు కేటీ దొడ్డి ఆంజనేయులు సల్కాపురం సుంకన్న మల్దకల్ నర్సింలు మద్దిలేటి మల్దకల్ మండల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు

# ఇన్ యాక్టివ్ గా మారిన బండి



కొడుకు మీద ఫోక్సో కేసు నమోదైన తర్వాత కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రాజకీయంగా అంత యాక్టివ్ గా లేరు. పైగా ఆయన తీవ్ర నిరాశలో కనిపిస్తున్నారు. ఒకప్పటి మాదిరిగా ప్రత్యర్థుల మీద ఆయన ఆగ్రహం గా ఉండడం లేదు. తీవ్రస్థాయిలో మాట్లాడటం లేదు. కార్యకర్తలను కలుస్తున్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారు. ఆ తర్వాత ఢిల్లీ లేదా హైదరాబాద్ వెళ్ళిపోతున్నారు. అత్యంత సన్నిహితులకు మాత్రమే ఆయన దగ్గరగా ఉంటున్నారు.కొద్దిరోజుల క్రితం బండి సంజయ్ ఆ మాత్రం కూడా అందుబాటులో లేకుండా పోయారు. సన్నిహితులకు కూడా ఆయన సమాచారం తెలియదు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తోంది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కి ఏమైంది.. ఆయన ఏమైపోయారు.. ఉన్నట్టుండి అజ్ఞాతంలోకి ఎందుకు వెళ్లిపోయారు అనే చర్చ నడిచింది. ఇక నమస్తే తెలంగాణ అయితే బండి సంజయ్ మీద టన్నులకొద్దీ బురద కథనాలు రాయడం మొదలుపెట్టింది. అయితే బండి సంజయ్ ఎట్టకేలకు బయటికి వచ్చారు. తాను ఎందుకు అజ్ఞాతంలోకి వెళ్లిపోయానో వివరించారు.బండి సంజయ్ అజ్ఞాతంలోకి వెళ్లలేదు. ఎవరికీ కనిపించకుండా పోలేదు. ఆయన అనారోగ్యానికి గురయ్యారు. కల్తీ పాలు తాగడం వల్ల ఆయన ఆరోగ్యం పాడైంది. దీంతో ఆయన చికిత్స తీసుకోవాల్సి వచ్చింది. గర్జన 20 సంవత్సరాలుగా బండి సంజయ్ కానీ దగ్గు లేదా జ్వరంతో కూడా బాధపడలేదు. హైదరాబాద్ నగరంలో కల్తీ పాలు తాగడం వల్ల ఐదు రోజులు ఆయన మంచానికే పరిమితమయ్యారు. ఇదే విషయాన్ని ఆయన కరీంనగర్ జిల్లా జమ్మికుంట లోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ రైతు సమ్మేళనంలో వెల్లడించారు.రైతులు రసాయన ఎరువులకు దూరంగా ఉండాలని.. ప్రకృతి సిద్ధ మీద దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. సేంద్రీయ సాగుతో రైతుల కోటీశ్వరులు కావచ్చని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులను ప్రకృతిసిద్ధమైన ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. మరోవైపు జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్ర నిర్వాహకులు 10,000 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయడాన్ని బండి సంజయ్ అభినందించారు.ఇటీవల కాలంలో హైదరాబాద్ నగరంలో కల్తీ ఆహార పదార్థాల వినియోగం పెరిగిపోయింది. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహిస్తున్న దాడులలో ఈ విషయాలు వెలుగుచూస్తున్నాయి. చివరికి కేంద్రమంత్రి కూడా కల్తీ పాల వల్ల అనారోగ్యానికి గురి కావడం ఆందోళన కలిగిస్తోంది.

# సెప్టెంబర్ నెల దర్శన కోటా విడుదల వివరాలు

: సెప్టెంబర్ నెలకు సంబంధించి టీటీ డీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి.తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను జూన్ 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి. 22న ఆర్జిత సేవా టికెట్ల విడుదల కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 22న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. వర్చువల్ సేవల కోటా విడుదల వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదల అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. శ్రీవాణి దర్శన కోటా విడుదల శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు. వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా... వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల... తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

# వనస్థలిపురంలో అక్రమ లింగ నిర్ధారణ రాకెట్ భగ్నం

**హయగ్రీవ హాస్పిటల్‌పై డికాయ్ ఆపరేషన్**
**– డైరెక్టర్ సహా ముగ్గురు అరెస్ట్**

వనస్థలిపురం పరిధిలోని హయగ్రీవ హాస్పిటల్‌లో అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారనే సమాచారంతో పోలీసులు డికాయ్ ఆపరేషన్ నిర్వహించి రాకెట్‌ను ఛేదించారు. ఈ కేసులో హాస్పిటల్ డైరెక్టర్ కొర్ర రాజు, రిసెప్షనిస్ట్ లోకేష్‌తో పాటు తుక్కుగూడ శ్రీ సాయి ధనుష్ క్లినిక్ ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. వనస్థలిపురం పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మహిళా పోలీసును డికాయ్‌గా హయగ్రీవ హాస్పిటల్‌కు పంపారు. హాస్పిటల్ డైరెక్టర్ కొర్ర రాజు, రిసెప్షనిస్ట్ లోకేష్ ఇద్దరూ కలిసి లింగ నిర్ధారణ పరీక్షలు చేయిస్తామని హామీ ఇచ్చారు. తమకు తెలిసిన తుక్కుగూడ వద్ద ఉన్న విజయ్ కుమార్ స్కాన్ చేసి పుట్టబోయే బిడ్డ ఆడా, మగా అని చెబుతాడని రిఫర్ చేశారు.

దీంతో పోలీసులు వెంటనే తుక్కుగూడ వద్ద శ్రీ సాయి ధనుష్ క్లినిక్‌లోని ల్యాబ్‌పై దాడి చేశారు. అక్కడ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న విజయ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**పోలీసుల హెచ్చరిక:**

ౠజూచీణు చట్టం ప్రకారం గర్భంలోని శిశువు లింగాన్ని తెలియజేయడం నేరం. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వనస్థలిపురం పోలీసులు హెచ్చరించారు. ఆడపిల్లల లింగ వివక్షకు వ్యతిరేకంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అక్రమ లింగ నిర్ధారణలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# తిరుమలలో భక్తుల రద్దీ

ఈరోజు తిరుమలలో భక్తుల రద్దీ భారీగా కొనసాగుతోంది. సర్వదర్శనం కోసం వేచి ఉండే సమయం సుమారు 15--18 గంటల సమయం పడుతుందికొన్ని రష్ రోజుల్లో ఇది 20--24 గంటలు కూడా దాటుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అనేక కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. ఇటీవలుణ విడుదల చేసిన వివరాల ప్రకారం కొన్ని రోజుల్లో 21 నుంచి 31 వరకు కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిన పరిస్థితి గత వారం రోజుల్లో రోజుకు 83 వేల నుంచి 93 వేల మందికి పైగా భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారుజూన్ 7న ఒక్కరోజే 93,230 మంది దర్శనం చేసుకోవడం విశేషం సర్వదర్శనం క్యూ లైన్ శిలాతోరణం ప్రాంతం వరకు విస్తరించిన దీంతో భక్తులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి కూడా రద్దీ ప్రభావం కనిపిస్తోంది. సాధారణంగా 2--4 గంటల్లో పూర్తయ్యే దర్శనం కొన్ని సమయాల్లో మరింత ఆలస్యం అవుతోంది.కాలినడకన వచ్చే దివ్యదర్శనం భక్తులకు కూడా 6 గంటలకుపైగా నిరీక్షణ తప్పడం లేదు రద్దీ నియంత్రణ

కోసం ఎఱ ా× ఆధారిత కమాండ్ కంట్రోల్ సిస్టమ్‌ను వినియోగిస్తున్నారు దీని వల్ల గతంలో 24--36 గంటలు పట్టిన దర్శనం, ఇప్పుడు పీక్ రష్‌లో కూడా 8--14 గంటల పరిధిలోకి తగ్గిందని అధికారులు చెబుతున్నారు

### ప్రజలకు త్రాగునీరు అందించలేకపోతున్న

## అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం...

### మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం అమీర్ పేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం లో ఏ రోజు త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడలేదు. ప్రజల నిత్య అవసరాలను తీర్చుకోవడానికి నీరు తప్పని సరి కదా. దాదాపు నెలన్నర రోజులుగా ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

నల్లాలకు సరఫరా చేయడానికి లేని నీరు ట్యాంకర్ల ద్వారా సప్లై చేసేందుకు ఎలా వస్తున్నాయి. హైదరాబాద్ నగర ప్రజలకు నీరు సరఫరా చేయలేమని ముఖ్యమంత్రి ప్రకటించి తమ అసమర్థతను వెల్లడించాలని అన్నారు.

## ఉపాధి హామీ కూలిలన పరామర్శించిన మంత్రి పొన్నం



హుస్నాబాద్ నుండి కరీంనగర్కు వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యంలో ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహిస్తున్న కూలీలను మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల పురోగతి, పనుల నిర్వహణ, వేతనాల చెల్లింపులు, పని పరిస్థితుల గురించి కూలీలతో మాట్లాడారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేసారు. గ్రామీణ పేద కుటుంబాలకు ఉపాధి కల్పించడంలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోంది. కూలీల సంక్షేమానికి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పథకం సమర్థవంతంగా అమలయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేస్తున్నానని అన్నారు.

# అక్కను వేధిస్తున్నాడని బావను చంపిన బావమరిది

అక్కను తరచూ వేధిస్తున్నాడని బావను బావమరిది హతమార్చాడు. గోల్కొండలోని పతేదర్వాజా ప్రాంతానికి చెందిన రుక్సానా అనే మహిళను పాతబస్తీకి చెందిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ చాంది మసూద్ పెళ్లి చేసుకున్నాడు. అయితే రుక్సానా భర్త తరచూ తనతో గొడవ పడుతున్నాడని పుట్టింటికి వచ్చింది. పుట్టింటికి వెళ్లి మరోసారి రుక్సానాతో గొడవ పడుతుండగా, తన అక్కను తరచూ వేధిస్తున్నాడని బావపై బావమరిది సోయల్ తిరగబడ్డాడు. అదే కోపంలో తన స్నేహితులు జాబేర్, అప్పుతో కలిసి చాంది మసూద్ను కత్తులతో విచక్షణారహితంగా హతమార్చాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలిస్తున్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి మరో ఇద్దరు బలి

హైదరాబాద్ పాతబస్తీలో విషాదం మరవకముందే.. అల్వాల్ పరిధిలో రోడ్డుపై తెగిపడిన కరెంట్ తీగలు తగిలి కరెంట్ షాక్తో తండ్రి కూతురు మృతి చెందారు. శనివారం తెల్లవారుజామున రోడ్డుపై తెగిపడిన చెట్టు కొమ్మలు తొలగిస్తూ కరెంట్ షాక్తో తండ్రి కూతుళ్లు సందీప్, రితిక మృతి చెందారు. వర్షాకాలం రాకముందు విద్యుత్ అధికారులు జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని స్థానికుల ఆగ్రహం.

# ఇంటి దొంగలను వెతికేపనిలో కాంగ్రెస్ హైకమాండ్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎన్నికల అంశంలో పార్టీ హైకమాండ్ ఇంటి దొంగలను వెతికే పనిలో పడింది. ఏకంగా రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్కే వెన్నుపోటుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. మీనాక్షి నటరాజన్కు రాజ్యసభ ఎంపీ చేజారేలా చేసిన, తెలంగాణ కాంగ్రెస్ లీడర్ల్పై అధిష్టానం ఆరా తీసింది. తెరవెనుక ఆపరేషన్ నడిపిన తెలంగాణ కాంగ్రెస్ నేత ఎవరని అరా తీస్తోంది. కీలక నేత పక్కా ప్లాన్ ప్రకారమే ఆపరేషన్ నడిపించినట్లు పార్టీ పెద్దలు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు సమాచారం. నిన్న ఏఐసీసీ అత్యవసర సమావేశం హాట్ హాట్ గా సాగింది.

## సూళ్లూరుపేటలో తప్పిన పెను ప్రమాదం

సూళ్లూరుపేట పెను ప్రమాదం తప్పింది. శ్రీ సిటీకి చెందిన ఎస్బీఎల్టీ బస్సు అగ్నికి అహుతి అయింది. ల నుండి కార్మికులను శ్రీ సిటీలో దించి వస్తుండగా ఘటన చోటు చేసుకుంది. సూళ్లూరుపేట జాతీయ రహదారిపై జీరో పాయింట్ వద్ద ప్రమాదం జరిగింది. కార్మికులు క్షేమంగా బయటపడ్డారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసారు.

# ఓటరు జాబితాలో బీజేపీ నాయకురాలు స్మృతి ఇరానీ పేరు మాయం

బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ పేరు ఓటరు జాబితానుంచి మాయమయింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అమేఠీ నుండి 2019లో ఎంపీగా ఎన్నికై, మేదాన్ మావయ్ గ్రామంలో స్మృతి ఇరానీ సొంత ఇల్లు నిర్మించుకుని, అదే పంచాయతీలో ఓటరుగా పేరు నమోదు చేసుకున్నారు. ఆ తరువాత జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, 2024 పార్లమెంట్ ఎన్నికల్లోనూ అక్కడి నుండే పోటీ చేసినా, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జాబితా నుండి స్మృతి ఇరానీ పేరు మాయమయింది. బీజేపీ నాయకుల ఫిర్యాదు మేరకు అమేఠీ జిల్లా మెజిస్ట్రేట్ విచారణకు ఆదేశించారు.

# హన్మకొండ జిల్లాలో హైడ్రా తరహా కూల్చివేతలు

హన్యకొండలో శనివారం ఉదయం హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగాయి. కోర్టు నుండి స్టేటస్ కో ఆర్డర్ ఉన్నా కూడా మున్సిపల్, కుడా అధికారులు కనికరించలేదనా బాధితులు ఆరోపించారు. గతంలో గుడిసెలు కూల్చుతామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రకటించారు. ఇప్పుడు దగ్గరుండి కూల్చివేతలకు కాంగ్రెస్ నాయకులు సహకరిస్తున్నారని బాధితులు మండిపడ్డారు. శనివారం, ఆదివారం కోర్టులకు సెలవు కావడంలో కూల్చివేతలకు ప్రణాళికలు వేసారని ఆరోపించారు. అధికారులు, కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యం చేస్తున్నరని గుడిసెవాసుల ఆవేదన.

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

### కాకినాడ రూరల్ సర్పవరంలో ఘటన

భర్తను భార్య తన ప్రియుడితో కలిసి హతమార్చిన ఘటన సర్పవరం లో చోటు చేసుకుంది. మార్చి 13న దుర్గాప్రసాద్ మృతి చెందాడు. భర్త గుండెపోటుతో చనిపోయినట్లు భార్య రమాదేవి నమ్మించింది. రమాదేవికి ఇన్స్టాగ్రామ్ లో బాపట్ల జిల్లా చెరుకుపల్లికి చెందిన గోపిసాయి పరిచయమయ్యాడు. తరువాత అది అక్రమ సంబంధానికి దారి తీసింది. తమ అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భార్య జ్యూస్ లో నిద్ర మాత్రలు కలిపి భర్తకు ఇచ్చింది. దుర్గా ప్రసాద్ స్పృహ తప్పి పడిపోయిన అనంతరం దిండుతో ఊపిరి ఆడకుండా చేసి భార్య, ప్రియుడు చంపివేసారు. 20 రోజుల కిందట మృతుడు కుమార్తెకు నిద్ర మాత్రల కొనుగోలు బిల్లులు, ప్రిస్క్రిప్షన్ ప్రియుడు పంపాడు. అనుమానంతో కుటుంబ సభ్యులకు మృతుడు కూతురు చూపించింది. విషయం పోలీసులకు చేరింది.

## సంపాదకీయం

# హర్మూజ్ విషాదం!

హిందూ మహాసముద్రం నుంచి పర్షియన్ గల్ఫ్‌లోకి వెళ్లే ఇరుకైన సముద్ర మార్గం.. నేడు ప్రపంచ వాణిజ్యానికి మూసుకుపోయిన భయంకరమైన ద్వారంగా మారింది. ప్రపంచంలోని మొత్తం సముద్రమార్గ చమురు వ్యాపారంలో పాతికశాతం, ద్రవ సహజ వాయువు వ్యాపారంలో ఇరవై శాతం హర్మూజ్‌నుంచే సాగుతాయి. అలాంటి కీలకమైన మార్గం నేడు అమెరికా-ఇరాన్ యుద్ధ వికృత క్రీడలకు వేదికైంది. అమెరికా, ఇజ్రాయెల్.. ఇరాన్‌పై యుద్ధానికి తెరలేపిన నాటినుంచి హర్మూజ్ ప్రాంతంలో అదుపులేని విధ్వంసం కొనసాగుతోంది. ఇరాన్ జలసంధిని మూసివేసింది. అమెరికా ప్రతి దిగ్బంధనం విధించింది. రెండువైపులా పావులుగా మారిన వేలాది నిర్దోషి నావికులు ప్రాణభయంతో నౌకలపై నిలబడి ఉన్నారు. హర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా దాదాపు 20వేలమంది నావికులు గల్ఫ్‌లో నిర్బంధావస్థలో చిక్కుకున్నారు. ఈ నావికుల్లో అత్యధిక సంఖ్య భారతీయులదే. ఇది ఈ యుద్ధంలో భారత్‌కు అత్యంత బాధాకరమైన వాస్తవం. అయినా మనదేశం నుంచి వినిపించేది దౌత్య నిరసన మాటలు మాత్రమే. ఇది మరింత భాధాకరం!

భారత షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, హర్మూజ్ జలసంధిలో 13 భారతీయ జెండాలు కలిగిన నౌకలు నిలిచిపోయాయి. గల్ఫ్ ప్రాంతం మొత్తంలో 18వేలకు పైగా భారతీయ నావికులు పని చేస్తున్నారు. వారిలో 562మంది నేరుగా ప్రభావిత జలాల్లో ఉన్నారు. జూన్ 8న అమెరికా నౌకాదళం పలావు జెండా కింద నడిచే ఒక చమురు ట్యాంకర్‌ను దాడి చేసి నాశనం చేసింది. దానిపై 24మంది భారతీయ నావికులున్నారు. అదే రోజు అమెరికా మరో పలావు జెండా నౌకపై దాడి చేసి ముగ్గురు భారతీయ నావికులను హతమార్చింది. ఈ దాడుల తర్వాత భారత్ వాషింగ్టన్‌లోని అమెరికా రాయబారిని పిలిచి నిరసన తెలిపింది. కానీ ఆ నిరసన ఏ అలలూ సృష్టించలేదు. అమెరికా నౌకల్లో ఉన్న వ్యక్తుల జాతీయతలు తమకు తెలియవని చెప్పడం అసాధ్యమని ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి మనోజ్ యాదవ్ స్పష్టం చేశారు. నౌకలను నాశనం చేయడానికి బదులు నిర్బంధించే అవకాశం ఉండేదన్నారు. యుద్ధంతో తమకు సంబంధం లేకున్నా, ఇరవై దేశాల పౌరులు ఇప్పటివరకు ప్రాణాలు కోల్పోయారు. భారత్ అందులో అత్యంత నష్టపోతున్న తటస్థ దేశం. చైనా, రష్యా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో నావిగేషన్ స్వేచ్ఛ కోసం తీర్మానాన్ని వీటో చేశాయి. బ్రిటన్, జర్మనీ, జపాన్ సహా నాటో మిత్రదేశాలు నౌకా ఎస్కార్ట్ ఆపరేషన్‌లో పాల్గొనడానికి నిరాకరించాయి. ఒంటరిగా పోరాడలేని భారత్, నిరసన మాటలతో సరిపెట్టుకుంటోంది. ఇది జాతీయ నాయకత్వ సామర్థ్యంపై తీవ్రమైన ప్రశ్న రేకెత్తిస్తోంది.

హర్మూజ్ వివాదంలో ఇరాన్ పాత్ర కూడా తక్కువేం కాదు. నౌకలపై ఐఆర్‌జీసీ దాడులకు తెగబడింది. అండర్‌మైన్స్‌తో బెదిరిస్తోంది. దీంతో షిప్పింగ్ సంస్థలు ఆ మార్గాన్ని పూర్తిగా నిలిపివేశాయి. కువైత్, యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్ వంటి గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణి దాడులు జరిపింది. ఆ దేశాల్లో అమెరికా సైనిక స్థావరాలున్నాయని మాత్రమే కారణం. ఆ దాడుల్లో అక్కడ నివసించే భారతీయులు కూడా బాధితులయ్యారు. ఇరాన్‌పై భారత్ తెలిపిన నిరసన కూడా అంతే నిర్లక్ష్యానికి గురైంది. ఏప్రిల్ 7న అమెరికా-ఇరాన్ మధ్య పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ప్రకటించినా, హర్మూజ్‌లో సముద్ర రవాణా పునరుద్ధరణ జరగలేదు. పరిస్థితి మరింత అస్థిరమైంది. ఇరాన్ ఓడరేవు సమీపంలో నిలిచిపోయిన భారతీయ నావికుడు అనిష్, యుద్ధం ప్రారంభమైన నాటినుంచి నౌకపైనే బందీగా ఉన్నారు. "మేం యుద్ధాన్ని, క్షిపణులన్నింటినీ ఇక్కడి నుంచే చూశాం" అని ఆయన చెప్పారు. కొందరు భారతీయ నావికులు ఇరాన్-అర్మేనియా సరిహద్దు మార్గంగా స్వదేశానికి చేరుకోగలిగారు. కానీ వేతనాలు రాలేదని అనేకులు నౌకపైనే ఉండిపోయారు. ఆర్థిక అనివార్యత వారిని ప్రమాదకర వాతావరణంలో ఉంచింది.

ఈ నేపథ్యంలో, యుద్ధం ముగింపువైపు ఆశావహ సంకేతాలు కనిపిస్తున్నాయి. ట్రంప్ రెండు రోజులపాటు చేపట్టిన ఇరాన్ లక్ష్యాలపై దాడులను అర్ధంతరంగా నిలిపివేశారు. ఇరాన్ సుసంపన్నమైన యురేనియంను మూడో దేశానికి అప్పగించడానికి సిద్ధంగా ఉందని చర్చలు జరుగుతున్నాయి. అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు పుంజుకున్నాయి. ముడి చమురు ధరలు తగ్గాయి. శాంతి అంచున ఉందన్న ఆశకు ఇవి నిదర్శనాలు. ప్రతిపాదిత శాంతి ఒప్పందంలోని ముఖ్యమైన అంశాల్లో హర్మూజ్ పునరుద్ఘాటన ఒకటిగా చర్చలో ఉంది. అయితే, ఈ శాంతి ప్రయత్నాలు ముందుకు సాగడానికి మరింత సమయం పట్టవచ్చు. ఆ సమయంలో కూడా నావికులు అదే ప్రమాదకర జలాల్లో నిలబడి ఉంటారు. 2026 హర్మూజ్ సంక్షోభం కారణంగా ఇప్పటివరకు 12మంది నావికులు మృతి చెందారు. 17 వ్యాపార నౌకలు దెబ్బతిన్నాయి. వాటిలో ఏడింటిని సిబ్బంది వదిలిపెట్టారు. ఈ గణాంకాల వెనుక ప్రతి సంఖ్యా ఒక మానవ విషాదం. హర్మూజ్‌ను ఎటువంటి షరతులు లేకుండా, సుంకాలు లేకుండా అన్ని దేశాల నౌకలకు అందుబాటులో ఉంచాలన్నది ప్రపంచ వాణిజ్య అవసరం మాత్రమే కాదు, అది నావికుల ప్రాథమిక హక్కు! ఈ యుద్ధం మొదలుపెట్టిన అమెరికా, ఇరాన్ రెండూ నిర్దోషులైన నావికుల ప్రాణాల విషయంలో విచారకరమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించాయి. ఇజ్రాయెల్ గాజాను ధ్వంసం చేసి, లెబనాన్‌లో యుద్ధం చేస్తూ, ఈ మొత్తం ప్రాంతాన్ని నరకంగా మార్చింది. ఆధునిక యుద్ధంలో గెలిచేవారెవరూ ఉండరు, ఓడిపోయేవారే ఉంటారన్న సత్యాన్ని గుర్తించడమే శాంతివైపు మొదటి అడుగు!

భారత్ ఈ సంక్షోభంలో కేవలం దౌత్య నిరసనలతో సరిపెట్టడం సరిపోదు. మరణించిన భారతీయ నావిక కుటుంబాలకు పరిహారం అందించే బాధ్యత భారత్‌దే.. గల్ఫ్ ప్రాంతంలో 18వేలమంది భారతీయ నావికులు పని చేస్తున్నారంటే, ఆ రక్షణ బాధ్యత నేరుగా ప్రభుత్వానిదే. జి-7 సదస్సులో మోదీ-ట్రంప్ సమావేశం జరగనున్న నేపథ్యంలో, హర్మూజ్‌లో మరణించిన, బందీగావున్న భారతీయ నావికుల అంశాన్ని అత్యంత పదునైన రీతిలో లేవనెత్తాలి. అది కేవలం మన నావికుల కోసమే కాదు, ప్రపంచ శాంతికి, స్వేచ్ఛా సముద్ర మార్గాల పరిరక్షణకు భారత్ నిజంగా కట్టుబడి ఉందని నిరూపించే సందర్భమది. మాటలు కాదు, ఇప్పుడు నావికుల కళ్లలోని ఆశకు సమాధానంగా చర్యలు కావాలి.



# కఠిన శ్రమతోనే కలల సాకారం!

"కలలు కంటే సరిపోదు. కఠిన శ్రమతోనే సాకారమవుతాయి" జెన్ జీ తరానికి -ప్రముఖ అమెరికన్ టెలివిజన్ రచయిత్రి, నిర్మాత షోండా రైమ్స్ ఓ ప్రసంగంలో చెప్పిన మాటలివి.

కేవలం ఊహల్లో బతికేస్తూ ఆచరణ శూన్యంగా మారే సోమరితనాన్ని ఆస్వాదించేవాళ్లు కలలు కనాల్సిన అవసరం లేదు -అంటూ ఆమె తీర్మానించేశారు. కావలసిన జీవితాన్ని ఊహించుకుంటూ కూర్చోవడం కాదు, అందుకోవడానికి పరిగెత్తాలన్నది ఆమె సూచన. ఈ మాటల వెనుక ఉన్న అసలు అంతరార్థం కలలు కనడం అనేది గమ్యాన్ని నిర్దేశిస్తుంది కానీ, శ్రమకు ప్రత్యామ్నాయం కాదని. ఒక వ్యక్తి రచయిత కావాలని కలగంటే సరిపోదు, నిరంతరం రాయడాన్ని అలవర్చుకోవాలంటారు ఆమె. ఉద్యోగంలో ఎదగాలన్నా, మంచి మార్కులు సాధించాలన్నా, వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాలన్నా -నిత్య శ్రమ ఒక్కటే మార్గం.

కలలు కనడం అనేది ఒక్కోసారి ఏమీ చేయకపోయినా ఏదో సాధిస్తున్నామనే భ్రమ, తాత్కాలిక మానసిక తృప్తినిస్తుంది. కఠిన శ్రమ ఒక్కటే.. ఆ భ్రమలను బద్దలు కొట్టి, కంటికి కనిపించే ప్రగతిని అందిస్తుంది. ఆశపడటం వేరు, దానికోసం క్షేత్రస్థాయిలో యుద్ధం చేయడం వేరన్నది షోండా రైమ్స్ గుర్తు చేస్తోన్న గొప్ప సూచన!

కలలకు క్రమశిక్షణ తోడవ్వాలి: క్రమశిక్షణ లేని కల కేవలం కోరికగానే మిగిలిపోతుంది. లక్ష్యాలను చేరుకోవడానికి నిరంతర ప్రయత్నం, క్రమశిక్షణతో కూడిన దినచర్య అవసరం.

ఆలోచనలకంటే ఆచరణే ముఖ్యం: ఊహల్లో విహరించడం సులువే. కాని, ఫలితాలిచ్చేది ఆచరణ. మనం ఊహించుకునే విషయాల కంటే, ప్రతిరోజూ చేసే పనులే భవిష్యత్తును నిర్ణయిస్తాయి.

శ్రమ మార్పును తెస్తుంది: కష్టపడటం వల్ల కేవలం విజయం మాత్రమే రాదు. అది ఒక వ్యక్తిలో, అతని ఆలోచనా విధానంలో అద్భుతమైన సానుకూల మార్పు తెస్తుంది.

స్ఫూర్తి వేరు.. ప్రగతి వేరు: ఏదైనా మోటివేషనల్ మాట విన్నప్పుడు కలిగే ఉత్సాహం వేరు. దానిని ప్రాక్టికల్‌గా అమలు చేయడం వేరు. లభించిన స్ఫూర్తిని అడుగుగా మార్చడమే విజయం.

స్పష్టత లేకున్నా ముందడుగు వేయాలి: భవిష్యత్తు గురించి పూర్తి స్పష్టత వచ్చేవరకు వేచి ఉండాల్సిన అవసరం లేదు. దొరికిన ప్రతి అవకాశాన్నీ ఉపయోగించుకుంటూ ముందుకు సాగడమే ముఖ్యమని షోండా బల్లగుద్ది మరీ చెప్తున్నారు.


నేటి తరానికి ఈ సందేశం ఎందుకు అవసరం?

ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియాలో మోటివేషనల్ కంటెంట్ విపరీతంగా పెరిగిపోయింది. చాలామంది స్ఫూర్తిదాయక కోట్లను సేవ్ చేసుకుంటారు, సక్సెస్ స్టోరీలు చూస్తారు, తమ ప్రణాళికల గురించి మాట్లాడుకుంటారు. కానీ అసలైన పని దగ్గరకు వచ్చేసరికి వెనకడుగు వేస్తారు. కలలు అందమైనవే, కానీ అవి మాత్రమే సరిపోవు. అద్భుతాలు దానంతట అవే జరగవు. ఎవరైతే మాయాజాలం కోసం ఎదురుచూడకుండా, క్రమశిక్షణ, ధైర్యంతో తమ చేతులతో భవిష్యత్తును నిర్మించుకుంటారో, వారికే నిజమైన విజయం దక్కుతుందని షోండా రైమ్స్ నిరూపించారు.

### ఎవరీ షోండా రైమ్స్?

అమెరికన్ టెలివిజన్ రంగంలో షోండా రైమ్స్ ఒక సంచలనం. ప్రముఖ రచయిత్రిగా, నిర్మాతగా, 'షోండాలాండ్' మీడియా సంస్థ వ్యవస్థాపకురాలిగా ఆమె ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందారు. అంతర్జాతీయంగా సూపర్ హిట్ అయిన 'గ్రేస్ అనాటమీ', 'స్కాండల్', 'ప్రైవేట్ ప్రాక్టీస్' వంటి టెలివిజన్ సిరీస్‌లను రూపొందించారు. ఆధునిక టెలివిజన్ ప్రపంచంలో బలమైన మహిళా పాత్రలను, వైవిధ్యమైన నటీనటులను ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుంది. భయం, వ్యక్తిగత ఎదుగుదలపై ఆమె రాసిన 'ఇయర్ ఆఫ్ యెస్' అనే పుస్తకం కూడా పాఠకులను ఎంతగానో ఆకట్టుకుంది.

# భవిష్యత్‌ను కూల్చేస్తున్నారు!



జెరూసలేం పురాతన గోడల నీడలో ఒక విషాదం మూగగా సాగిపోతోంది. అది -తూర్పు జెరూసలేంలోని సిల్వాన్ ప్రాంతంలో అల్-బుస్తాన్ సందుల్లో బుల్డోజర్ల మోత. ప్రపంచ దృష్టి గాజా యుద్ధంపైనుంచి ఇరాన్, లెబనాన్‌వైపు మళ్లిన సమయాన్ని అవకాశంగా వాడుకుంటూ, ఇజ్రాయెల్ పాలనాయంత్రాంగం తూర్పు జెరూసలేంలో పాలస్తీనియన్లను ఇళ్లనుంచి వెళ్లగొట్టే ప్రక్రియను వేగవంతం చేసింది. 2023 చివరి నుంచి ఇప్పటివరకు 59 ఆస్తులు నేలమట్టమయ్యాయి. కూల్చివేత ఆదేశాలు పొందిన వేలాది పాలస్తీనా కుటుంబాలు మున్సిపాలిటీ విధించే లక్షలాది డాలర్ల జరిమానాల భయంతో తమ ఇళ్లను తామే పెద్ద సుత్తులతో ధ్వంసం చేసుకుంటున్నారు. కష్టపడి కట్టుకున్న ఇళ్లను స్వయానా కూల్చుకుంటున్న వైనం.. ఆధునిక చరిత్రలో అత్యంత వేదనాభరితమైన దృశ్యాలలో ఒకటి కాకపోదు.

58 ఏళ్ల ఫాయెజ్ అవద్ శిథిలాలపై కూర్చుని మిగిలిన ఒక్క అంతస్తును దీనంగా చూస్తూ.. "ఈ ఇల్లు కట్టుకోవడానికి జీవితాలను ధారపోశాం. వాళ్లు నన్ను, నా పిల్లలను మళ్లీ రోడ్డుపైకి తెచ్చారు" అని నిట్టూర్చాడు. ఈ మాటల వెనుక ఒక తరం మొత్తం పోగొట్టుకున్న కలల చరిత్ర ఉంది. సిల్వాన్‌లో స్థానిక సామాజిక కార్యకర్త ఫఖ్రీ అబు దియాబ్ ఇల్లు చాలా కాలం కిందటే కూల్చేశారు. ఇప్పుడు శిథిలాల పక్కన ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక నివాసం నుంచి కూడా ఆయనను, ఆయన భార్యను ఖాళీ చేయాలని అధికారులు బెదిరిస్తున్నారు. "ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితులను వాడుకుని ఈ సమస్యకు ముగింపు పలకాలని ఇజ్రాయెల్ చూస్తోంది. అంతర్జాతీయ సమాజం మమ్మల్ని ఒంటరిగా వదిలేసింది. మునిసిపాలిటీ మాపై, మా ఉనికిపై బుల్డోజర్లతో యుద్ధం చేస్తోంది" అన్నారు అబు దియాబ్. ఇది కేవలం ఒక నగరంలో జరుగుతున్న ఆస్తుల తొలగింపు మాత్రమే కాదు. ఒక ప్రాంత ప్రజల అస్తిత్వాన్నే చెరిపివేసే రాజకీయ వ్యూహం!


జెరూసలేం యూదులు, క్రైస్తవులు, ముస్లింలకు సమానంగా పవిత్రమైన నగరం. 1967 మధ్యప్రాచ్య యుద్ధంలో జోర్డాన్ నుంచి తూర్పు జెరూసలేంను స్వాధీనం చేసుకున్న ఇజ్రాయెల్, తర్వాత దాన్ని తనలో విలీనం చేసుకుంది. కానీ ఈ విలీనాన్ని అంతర్జాతీయ సమాజంలో చాలా దేశాలు గుర్తించలేదు. అప్పటి నుంచి తూర్పు జెరూసలేం ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదానికి ప్రధాన కేంద్రంగా మారింది. మెజారిటీ ఇజ్రాయెలీలు జెరూసలేం మొత్తాన్ని తమ రాజధానిగా భావిస్తుంటే, పాలస్తీనియన్లు మాత్రం తాము కలలుగంటున్న భవిష్యత్తు స్వతంత్ర దేశానికి తూర్పు జెరూసలేం రాజధానిగా ఉండాలని కోరుకుంటున్నారు. అయితే, ప్రస్తుత ఇజ్రాయెల్ ప్రభుత్వం పాలస్తీనా దేశం అనే ఆలోచననే 'సమాధి' చేస్తామని ప్రతిజ్ఞ చేసింది. దానికి అనుగుణంగానే నేలమట్టమవుతున్న ఇళ్లు, నిర్వాసితమవుతున్న కుటుంబాలు సాక్ష్యమిస్తున్నాయి.

అల్-బుస్తాన్‌ను బైబిల్ నేపథ్యంతో కూడిన 'కింగ్స్ గార్డెన్'గా మార్చాలన్న జెరూసలేం మున్సిపాలిటీ ప్రణాళిక దాదాపు రెండు దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఈ ఉద్యానవనం నిర్వహణను ఒక యూదు సెటిలర్ సంస్థకు అప్పగించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. జనానికి ఖాళీ స్థలాలు లేని చోట పార్కు నిర్మించడమే తమ ఉద్దేశమని మున్సిపాలిటీ చెబుతున్నా, ఆ వాదన డొల్లగా ఉంది. ఇజ్రాయెల్ మానవ హక్కుల సంస్థ 'బిమ్కోమ' గణాంకాల ప్రకారం, 2025లో జెరూసలేంలో ఆమోదించిన కొత్త గృహ నిర్మాణ అనుమతుల్లో కేవలం ఏడుశాతమే పాలస్తీనియన్లకు మంజూరయ్యాయి. వీరు నగర జనాభాలో దాదాపు నలభై శాతం ఉన్నప్పటికీ. ఒకవైపు ఇళ్లు కట్టుకోనివ్వరు, మరోవైపు ఉన్న ఇళ్లను కూల్చేస్తారు. ప్రత్యామ్నాయ అభివృద్ధి ప్రతిపాదనలపై రాజీకి రావడానికి స్థానికులు చేసిన ప్రయత్నాలను అధికారులు తిరస్కరించారు. ఇది రాజ్య యంత్రాంగం చేతిలో సాగుతున్న నిరాయుధ యుద్ధమని అర్థం చేసుకోవచ్చు.

ఇజ్రాయెల్ చట్టాలు 1948కి ముందు యూదుల యాజమాన్యంలో ఉన్న ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి సెటిలర్లకు అనుమతిస్తున్నాయి. దీని ఫలితంగా సిల్వాన్‌లోని మరో ప్రాంతం 'బత్న్ అల్-హవా'లో దశాబ్దాలుగా నివసిస్తున్న పాలస్తీనా కుటుంబాలపై 'ఆక్రమణదారులు'గా ముద్ర వేస్తున్నారు. అదే సమయంలో, 1948లో జాఫావంటి ప్రాంతాల నుంచి పారిపోయి వచ్చిన పాలస్తీనా కుటుంబాలు తమ మూల స్థలాలను తిరిగి క్లెయిమ్ చేసుకోవడానికి ఆ చట్టాలు వీలు కల్పించవు. ఒకే న్యాయవ్యవస్థ నీడలో ఒకరికి అనుమతి, మరొకరికి నిరాకరణ. ఇది న్యాయమా అన్న ప్రశ్నకు సమాధానం ప్రపంచపై ఉంది.

పురాతన జెరూసలేంలోని క్రైస్తవ, ముస్లిం ప్రాంతాలలో ఇప్పుడు యూదు సెటిలర్లు నివసిస్తున్న భవనాలపై ఇజ్రాయెల్ జెండాలు కనిపిస్తాయి. ఓల్డ్ సిటీలోని యెషీవా వివాదం ఈ సంక్లిష్టతను మరింత స్పష్టంగా చూపిస్తోంది. బ్రిటిష్ పాలన కాలంలో 1929లో జరిగిన మతపరమైన అల్లర్ల సమయంలో మూతపడిన ఆ యెషీవాను పాలస్తీనియన్ కాపలాదారు మహమ్మద్ బాషా అబ్దుల్‌ఘనీ దశాబ్దాలపాటు కాపాడారు. లోపలి వేలాది మతపరమైన గ్రంథాలను భద్రంగా ఉంచారు. 1967లో ఆ తాళాన్ని ఇజ్రాయెల్ అధికారులకు అప్పగించారు. ఆ నిస్వార్థ సేవకు బదులుగా ఇప్పుడు ఆయన కుటుంబంలోని పన్నెండు మంది సభ్యులు (అధిక శాతం వృద్ధులు) కోర్టు ఆదేశాల ద్వారా ఆ భవనాన్ని ఖాళీ చేయాల్సిన పరిస్థితిలో ఉన్నారు. "మాకు వెళ్లడానికి వేరే చోటులేదు. నాకు తెలిసిన ఒకే ఒక్క ఇల్లు ఇదే" అని 76 ఏళ్ల ముఫిద్ బాషా అన్నారు. మతగ్రంథాలను కాపాడిన చేతులకు దక్కిన బహుమతి నిర్వాసనం. ఇంతకంటే దారుణమైన వైచిత్రి మరొకటి ఉంటుందా?

2018లో తూర్పు జెరూసలేంలో ప్రవేశపెట్టిన కొత్త భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా ప్రభుత్వం పాలస్తీనియన్లను ఖాళీ చేయించడానికి సాధనంగా వాడుకుంటోందని 'బిమ్కోమ' ఇటీవల విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. "ప్రస్తుతం జెరూసలేంలోని పాలస్తీనియన్లు తాము సురక్షితంగా లేమని భావిస్తున్నారు. చివరికి సొంత ఇంటిలో కూడా వారికి రక్షణ లేని పరిస్థితి ఏర్పడింది" అని ఇజ్రాయెల్ సెటిలర్ వ్యతిరేక సంస్థ 'ఇర్ అమీమ'కు చెందిన పరిశోధకుడు అవీవ్ టాటర్స్కీ అన్నారు. తూర్పు జెరూసలేంలో పరిస్థితి 'చాలా దారుణంగా' ఉందని యూరోపియన్ యూనియన్ ఇటీవల ఒక ప్రకటన విడుదల చేసింది. ఇజ్రాయెల్ సెటిలర్ల విధానాలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేసింది. అంతర్జాతీయ దౌత్యవేత్తలు అల్-బుస్తాన్ సందర్శించి పాలస్తీనియన్లతో మాట్లాడుతున్నారు. కానీ ప్రకటనలు వస్తున్నాయి, బుల్డోజర్లు ఆగడం లేదు. 1948లో జాఫానుంచి పారిపోయి, అప్పటి నుంచి మూడుసార్లు నివాసాలు మారిన 97 ఏళ్ల యుస్రా ఖ్వైదర్ మంచానికే పరిమితమై, "వారు మమ్మల్ని ఇక్కడి నుంచి వెళ్లగొట్టాలని చూస్తున్నారు. నేను అనారోగ్యంతో ఉన్నాను, నడవలేను. మేం కేవలం దేవుడిపైనే భారం వేశాం" అంటున్నారు. ఆ మాటలు ఒక వ్యక్తి ఆర్తనాదం మాత్రమే కాదు, అంతర్జాతీయ న్యాయంపట్ల విశ్వాసాన్ని పోగొట్టుకున్న ఒక జాతి వేదన!! ■



జీవితంలో ఏదో మిస్సైన భావన కలుగుతోందా? అంటే -ఎక్కువ సమయం ఆన్‌లైన్‌లో గపుడుతున్నారన్న మాట. ఒక్కసారి వెనకొచ్చి చూడండి. అంటే -ఆన్‌లైన్ అందుబాటులో లేని కాలానికి. అప్పుడు చాలామంది ఏంచేసేవారు. పుస్తకం చదవడం, కొత్త నైపుణ్యాన్ని నేర్చుకోవడం, ఎక్కువ మందితో మాట్లాడడం, కొత్తప్రదేశాలను సందర్శించడం, వ్యాయామాలు చేయడం.. ఇలాంటి ఆఫ్‌లైన్ యాక్టివిటీస్‌కి టైం పెట్టేవారు. ఇప్పుడూ అదే పని చేయండి. రోజూ ఆన్‌లైన్‌లో వృథా చేస్తున్న సమయాన్ని వీటికి కేటాయించి చూడండి. మీ జీవితం కచ్చితంగా మెరుగుపడుతుంది. మీరు మిస్సైవుతున్నది అదే!

-మహాదేవ

**వింతల్లో వింతలు**

## వారెవా.. ఏమి ప్లాను బాసు!



షాపింగ్ అంటే మనసు పరవశించిపోతుంది. కానీ జేబు ఖాళీ అవుతుంది! దీనికి సరికొత్త పరిష్కారం కనుగొన్నారు దక్షిణ కొరియా యువతరం. "డోపమైన్ సైట్లు" అని పిలువబడే నకిలీ షాపింగ్ యాప్‌లలో అచ్చం అసలు మార్కెట్‌ప్లేస్‌లా ఉత్పత్తులు, రివ్యూలు, కార్ట్, చిరునామా నమోదు అన్నీ ఉంటాయి. ఆర్డర్ బటన్ నొక్కితే డెలివరీ బాయ్ మ్యాప్‌లో రియల్‌టైమ్‌లో కదులుతాడు. కానీ చివరికి ఏమీ రాదు, ఒక్క రూపాయి కూడా పోదు! అయినా మెదడుకు అదే సంతోషం, అదే డోపమైన్ రష్! అధిక జీవన వ్యయం నడుమ పొదుపు చేస్తూనే మానసిక తృప్తి పొందే ఈ విచిత్ర ట్రెండ్ నిజంగా వింతే!



# కంఫర్ట్ జోన్ దాటాల్సివచ్చింది!

'హృదయమా.. వినవే హృదయమా.. ప్రాణమా.. నువు నా ప్రాణమా.. అనే పాటతో కుర్రకారుని అలరించి 'మేజర్' చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకుందీ కథానాయిక సయీ మంజ్రేకర్. వినోదాత్మక, ప్రేమకథా చిత్రాలతో అలరించిన ఈ భామ మొదటిసారిగా 'ఇకాయ్' అనే హారర్ చిత్రంతో సినీప్రియుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. 'నేను ఇప్పటి వరకు నటించిన చిత్రాలలో 'ఇకాయ్' అత్యంత సవాలుతో కూడిన చిత్రం. చిత్రీకరణ సమయంలో నా కంఫర్ట్ జోన్ దాటి నన్ను నేను ముందుకు నెట్టుకోవలసిన సందర్భాలు ఎదురయ్యాయి. కొన్ని సన్నివేశాలకు అవసరమైన భావోద్వేగాలు సహజంగా నటించవలసి వచ్చింది. కొన్నిసార్లు ఇబ్బంది కలిగించినప్పటికీ ఇలాంటి అనుభవాలే గొప్ప నటి అయ్యేందుకు సహాయపడతాయి. కొత్త పాత్రలలో నటించేటప్పుడు ఒక కథానాయికగా నన్ను నేను సవాలు చేసుకుంటూనే ఉంటాను. ఈ చిత్రంలో ప్రేక్షకులు నాలో పూర్తిగా భిన్నమైన కోణాన్ని చూస్తార'ని తెలిపింది కథానాయిక సయీ మంజ్రేకర్. బాలీవుడ్ కథానాయకుడు రాఘవ్ జుయల్, దర్శకుడు రాజ్ సింగ్ చౌదరి కలయికలో తెరకెక్కనున్న చిత్రం 'ఇకాయ్'. ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రారంభంలో విడుదలయ్యే అవకాశం ఉందని సినీవర్గాలు తెలిపాయి.

## ఫొటో స్టార్!




# ఆ పాట వింటే సల్మాన్ ఏడ్చేసేవాడు..

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్, నటి ఐశ్వర్యారాయ్ నటించిన 'హమ్ దిల్ దే చుకే సనమ్' ఇప్పటికీ అత్యంత ఆదరణ పొందిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. 1999లో విడుదలైన ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వం వహించారు. ఇందులోని 'తడప్ తడప్' పాట సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది.

అయితే, ఈ పాట విని ఓసారి సల్మాన్ ఏడ్చేశారట. ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో సంగీత దర్శకుడు ఇస్మాయిల్ దర్బార్ ఈ విషయాన్ని పంచుకున్నారు. "ఒకరోజు సంజయ్ లీలా భన్సాలీ ఆ పాటను వింటుండగా, అందులో వచ్చిన కొన్ని పదాలు విని గదిలో అందరూ నిశ్శబ్దంగా ఉండిపోయారు.

నేను ఏమైంది? అని అడిగాను. అప్పుడు అక్కడే ఉన్న సల్మాన్ స్పందిస్తూ.. 'నేను ఈ పాట విన్నప్పుడల్లా చాలా బాధగా అనిపిస్తుంది. దయచేసి నా ముందు దీన్ని ప్లే చేయకండి' అని అన్నారు" అంటూ



ఇస్మాయిల్ నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. ఆ పాట వినగానే సల్మాన్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారని, గట్టిగా ఏడుస్తూ అరవడం తాను స్వయంగా చూశానని తెలిపారు.



# 'మహానటి' కావాలట!

కొత్తదనం నిండిన కథలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంటుంది కథానాయిక కీర్తి సురేశ్. ఆమె గతేడాది 'రివాల్వర్ రీటా', 'ఉప్పుకప్పురంబు'లాంటి చిత్రాలతో సందడి చేసినా.. అవి సినీప్రియుల్ని అంతగా ఆకట్టుకోలేదు. ప్రస్తుతం పలు భాషలలో వరుస చిత్రాలతో బిజీగా గడుపుతున్న కీర్తి.. 'మహానటి'లాంటి పాత్రలు మళ్లీ కావాలంటోంది.

ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి.. భవిష్యత్ పాత్రలు, 'మహానటి' చిత్రం గురించి గుర్తు చేసుకుంది. "మహానటి" నా జీవితాన్నే మార్చేసిన సినిమా. కెరీర్ ప్రారంభంలోనే ప్రముఖ నటి సావిత్రి పాత్రను పోషించడానికి ఎంతో భయపడ్డాను. ఆ సమయంలో నేను సాధారణ పాత్ర చేయట్లేదని నాకు తెలుసు. కానీ ఈ చిత్రం నన్ను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టింది. ఇటీవలి కాలంలో నాకు మళ్లీ అలాంటి విజయం దక్కలేదు. ప్రస్తుతం నేను 'మహానటి'లాంటి శక్తిమంతమైన పాత్రల కోసమే ఎదురుచూస్తున్నా" అని తన మనసులోని మాటల్ని బయటపెట్టింది కీర్తి.



# రావుబహదూర్'కు భలే ఛాన్స్?

జూన్ నెలలో రామ్‌చరణ్ పెద్ది సినిమాతో బాక్సాఫీస్ దగ్గర ఒక శుభారంభంతో మొదలైతే ఎండింగ్ మాత్రం అక్కినేని యంగ్ హీరో అఖిల్ అక్కినేని చూసుకుంటాడని అంతా ఫిక్స్ అయ్యారు. తాను చేస్తున్న అవైటెడ్ సినిమా 'లెనిన్' విడుదల జూన్ 26కి లాక్ చేశారు. కానీ ఈ డేట్‌లో కూడా సినిమా ఇపుడు అనుమానమే అన్నట్టుగా బలమైన రూమర్స్ వినిపిస్తున్నాయి. దీనితో ఈ డేట్‌కి స్లాట్ ఖాళీ అయ్యింది. మరి ఈ ఖాళీ ప్లేస్‌ని సత్యదేవ్, వెంకటేష్ మహా అలాగే సూపర్ స్టార్ మహేష్‌బాబుల కాంబినేషన్‌లో వస్తున్న 'రావు బహదూర్'కి మంచి ఛాన్స్ దొరికినట్టేనని చెప్పాలి. ఈ చిత్రాన్ని జూలై 3కి వారు లాక్ చేశారు. కానీ ఒకవేళ లెనిన్ రాకపోతే మాత్రం ఇది బెస్ట్ ఛాయిస్ అవుతుంది. ఈ రెండు సినిమాల విషయంలో ఏం జరుగుతుందో చూడాలి.

# టీజర్‌లో ఓ.. సుకుమారి!

తిరువీర్, ఐశ్వర్య రాజేశ్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ..! సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకుడు. గంగా ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రమిది. మహేశ్వరరెడ్డి మూలి నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం టీజర్ విడుదలైంది. ఒక్క నిజం దాచి పెట్టి కథానాయకుడిగా పెళ్లి చేస్తే ఏం జరిగిందన్న ఆసక్తికర అంశానికి వినోదాన్ని జోడించి ఈ మూవీని తీర్చిదిద్దినట్టు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఝాన్సీ, మురళీధర్ గౌడ్, ఆనంద్, అంజిమామ, శివానంద్, కోట జయరామ్ తదితరులు నటిస్తున్నారు.





# ఓటీటీకి దృశ్యం-3

మోహన్‌లాల్ కీలక పాత్రలో జీతూ జోసెఫ్ దర్శకత్వంలో వచ్చిన తాజా క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్ 'దృశ్యం-3'. మలయాళంతో పాటు తెలుగులోనూ విడుదలైన సినిమా మిశ్రమ స్పందనలకే పరిమితమైనా.. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ.200 కోట్లకు పైగా రాబట్టింది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోనూ అలరించేందుకు సిద్ధమైంది. జూన్ 18 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని ఓటీటీ ప్లాట్ఫామ్ శనివారం అధికారికంగా ప్రకటించింది. మలయాళంతోపాటు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో ప్రసారం కానుంది.

**సినిమా కథేంటంటే..?**

'దృశ్యం-2' ఎక్కడైతే ముగిసిందో.. అక్కడినుంచే ఈ మూడో భాగం కథ మొదలవుతుంది. వరుణ్ హత్య కేసును హైకోర్టు కొట్టేయడంతో జార్జ్ (మోహన్‌లాల్) కుటుంబానికి గొప్ప ఉపశమనం దొరుకుతుంది. వాళ్లంతా తమ చేదు గతాన్ని మర్చిపోయి ప్రశాంతంగా జీవించడం ప్రారంభిస్తారు. ఆ తర్వాత కొన్నాళ్లకు జార్జ్ తమ కథనే 'దృశ్యం' పేరుతో సినిమాగా తీసి నిర్మాతగా భారీ విజయాన్ని అందుకుంటాడు. మరోవైపు, పెద్ద కూతురు అంజు (అన్సీబా హాసన్)కి పెళ్లి చేయాలనే ప్రయత్నాలు చేస్తుంటాడు. అయితే, కుదిరిన ప్రతి సంబంధం.. ఆఖరి నిమిషంలో ఆగిపోతుండటంతో జార్జ్‌లో ఓ అనుమానం మొదలవుతుంది. దాని గురించి కాస్త లోతుగా ఆరా తీయగా.. కొందరు శత్రువులు తన కుమార్తెకి పెళ్లి కానివ్వకుండా చేయాలని.. ఆమెని జైలు పాల్జేసే ఉద్దేశంతో పెద్ద కుట్రకి తెరలేపారని అర్థమవుతుంది. ఆ కుట్ర చేస్తున్నది ఎవరు? దీనికి, వరుణ్ కుటుంబానికి ఉన్న సంబంధం ఏంటి? జార్జిని దెబ్బకొట్టాలని చూస్తున్న పోలీసులు ఈ కుట్రను ఎలా వాడుకున్నారు? ఈసారి తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి జార్జ్ ఏం చేశాడు? అన్నదే సినిమా కథ.